ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 19, జనవరి 2024 | 16 పేజీలు





## ఎల్‌డబ్ల్యూఈ పనులపై మంత్రి తుమ్మల ఆరా

- పనుల ఆలస్యంపై అధికారులతో సమీక్ష
- ఫారెస్టు క్లియరెన్స్‌ల కోసం సీఎం కార్యాలయ అధికారులతో మాట్లాడిన మంత్రి

16వ పేజీలో...



2లో..

# పచ్చటి నేలలో.. రాకెట్ లాంచర్‌లా?

ఉలిక్కపడ్డ నిఘా వ్యవస్థ
పామేడు ఘటనపై పోస్టుమార్టం
దాడిలో పాల్గొన్నది ఎవరు..?
వ్యూహకర్త ఎవరు..?
ఛత్తీస్‌గఢ్, తెలంగాణ మావోయిస్టులు సంయుక్తంగా దాడికి పాల్పడ్డారా..?
ఆరాతీస్తున్న కేంద్ర, రాష్ట్ర ఇంటిలిజెన్స్‌సంస్థలు
ఇప్పటికే ఆ దిశగా అడుగులు



చర్ల ప్రభాతవార్త:
సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి నుండి బుధవారం తెల్లవారు జాము వరకు మూడు బేస్ క్యాంపులపై మావోయిస్టులు ముప్పేటదాడి చెయ్యడంతో పోలీస్ వ్యవస్థ ఒక్కసారిగా ఉలికిపాటుకు గురైంది. సరిహద్దు ప్రాంతంలో ఇటువంటి భీకరదాడికి మావోయిస్టులు పాల్పడడం ఇదే మొదటిసారి. అందులోనూ పెద్ద ఎత్తున అత్యాధునిక రాకెట్ లాంఛర్‌లు వినియోగించడంతో కేంద్ర, రాష్ట్ర ఇంటిలిజెన్సీ వ్యవస్థలు అంతా అప్రమత్తం అయ్యి తాజా ఘటనపై కూపీలాగుతున్నాయి.



రూ. 12కోట్లు విలువైన ప్రభుత్వ స్థలం స్వాధీనం
లకారం ట్యాంక్ బండ్ వద్ద 4ఎకరాల ప్రభుత్వ స్థలంకు రక్షణ చర్యలు

16 లో..

## భూ ఆక్రమణదారులపై.. కలెక్టర్ కన్నెర్ర

ఖమ్మం,జనవరి 18, ప్రభాతవార్త ః
భూ అక్రమణదారులపై కలెక్టర్ కన్నెర్ర చేశారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం జిల్లా కలెక్టర్ స్వయంగా రంగంలోకి దిగటంతో భూ భూకబ్జాకోరుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలన్న ప్రభుత్వ సంకల్పంతో జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వరుస దాడులకు శ్రీకారం చుట్టారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశేషమైన స్పందన లభిస్తుంది. రూ. 12కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడి రక్షణ చర్యలు తీసుకోవడంపై కలెక్టర్ స్పందించారు.



2 లో..

# కల్తీ కల్లోలం కొనసాగుతున్నది

పిచ్చి పామాయిల్ మొక్కల భాగోతం వీధిన పడుతున్నది
రోజూ పెరుగుతున్న బాధిత రైతుల సంఖ్య
2018 బ్యాచ్ మీద కమ్ముకుంటున్న నీలినీడలు
ఆ ఇద్దరు అధికారులను బాధ్యుల్ని చేస్తారా
హెచ్‌ఓ పిడి రమణ వ్యాఖ్య దేనికి సంకేతం
ఎపి హైకోర్టు తాజా ఆదేశాలతో అధికారులకు షాక్
అశ్వారావుపేట డివిజన్ పరిధిలో ఆందోళనలు

అశ్వారావుపేట-సత్తుపల్లి/ప్రభాతవార్త
సత్తుపల్లి-అశ్వారావుపేట ప్రాంతాల్లో నకిలీ పామాయిల్ మొక్కల సంక్షోభం రోజుకో మలుపు తిరుగుతున్నది. ముందుగా నారాయణపురం గ్రామ రైతులు ఈ కల్లోలాన్ని బయటపెట్టగా, విషయాన్ని తెలుసుకున్న తత్తిమా రైతులనేకమంది తమకూ తీవ్ర నష్టం జరిగిందంటూ ఒకరొకరుగా బయట పడుతున్నారు. రోజురోజుకూ బాధితుల సంఖ్య పెరుగుతున్నది. ప్రస్తుతానికి 2018 బ్యాచ్ స్ప్రౌట్స్ మీదనే



16వ పేజీలో...

## సోనియమ్మ వస్తే స్వాగతిస్తాం

మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి



2వ పేజీలో...

## తమ్మినేనికి మంత్రి పొంగులేటి పరామర్శ



వివరాలు మెయిన్ పేజీలో...

## నాసిరకం నిర్మాణంతో కుప్పకూలిన బ్రిడ్జి స్లాబ్

వైరా మండలం సోమవరం వద్ద ఘటన

# పచ్చటి నేలలో.. రాకెట్ లాంఛర్ లా..?

(మొదటి పేజీ తరువాయి..)

### -ఉలిక్కిపడ్డ పోలీస్ వ్యవస్థ

మావోయిస్టుల మెరుపుదాడితో పోలీస్ వ్యవస్థ ఉలికిపాటుకు గురైంది. తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టలు తగ్గుముఖం పట్టారని ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతాన్ని షెల్టర్ జోన్‌గా ఏర్పాటు చేసుకొని కేవలం వారి ఉనికి కోసమే అడపాదడపా దాడులకు పాల్పడుతున్నారని రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు పలు సందర్భాల్లో వెల్లడించిన దాఖలాలు ఉన్నాయి. మావోయిస్టులు సంఖ్య ఘననీయంగా తగ్గిందని వారి లెక్కలు చెప్తున్నా తాజా దాడిలో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన మావోయిస్టులు కలిసి సంయుక్తంగా దాడి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ దాడిలో సుమారు వెయ్యిమంది వరకు దాడికి పాల్పడి ఉంటారని ప్రత్యక్ష సాక్షులు చెప్తున్న క్రమంలో మావోయిస్టుల సంఖ్య ఘననీయంగా పెరిగిందా లేక ఛత్తీస్ఘఢ్‌కు చెందిన మావోయిస్టులు ఆదివాసీలు కలిసి ఈ దాడికి పాల్పడ్డారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

### -పామేడు ఘటనపై పోస్టుమార్టం

మూడు బేస్ క్యాంపులపై మూడువైపులా చుట్టుముట్టి రాకెట్ లాంఛర్లు వినియోగించి కాల్పులకు పాల్పడటం పట్ల నిఘా సంస్థలు పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. దాడిలో ఎంతమంది పాల్గొన్నారు, వీరంతా ముందుగా ఎక్కడ సన్నద్ధం అయ్యారు, వీరికి అధునాతన ఆయుధ సంపత్తి ఎక్కడ నుండి వస్తుంది, తెలంగాణ ఛత్తీస్ఘఢ్‌కు చెందిన మావోయిస్టులు సంయుక్తంగా దాడిలో పాల్గొన్నారా, లేక వారికి ఆదివాసీలు సహకరించారా అన్న కోణంలో విచారణ వేగవంతం చేసినట్లు తెలుస్తుంది. గతంలో మావోయిస్టులకు ఎవరెవరు సహకరించారు. ప్రస్తుతం మావోలకు ఎవరు సహకరం అందిస్తున్నారని అరాతీస్తున్నారు. ఇప్పటికే కొందరు వ్యక్తులు మావోయిస్టులకు వస్తువులు మందుగుండు సామాగ్రి తరలించి పోలీసులకు పట్టుబడ్డ వారిని ఇప్పుడు ఎవరెవరూ వారికి సహాయ సహకారాలు చేస్తున్నారు. అన్న కోణంలో దర్యాప్తును ముమ్మరం చేసినట్లు వినికిడి.

### -దాడికి వ్యూహకర్త ఎవరు..?

పామేడు తరహా దాడులు ఛత్తీస్‌గఢ్‌లో పలు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఆయా ఘటనలో భద్రతా బలగాలపై మావోయిస్టులు పైచేయి సాధించారు. ఇటువంటి దాడులకు సిద్ధహస్తుడు మడివి హిడ్మా. ఇతను పిఎల్‌జిఏ(పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ)కి నాయకత్వం వహిస్తున్నాడు. దాడులు చేయడంతో అందవేసిన చెయ్యి. పక్కా వ్యూహాలు రచించి పథకం ప్రకారం దాడులు చేయడంలో సిద్ధహస్తుడు. హిడ్మా నేతృత్వంలో 2021 ఏప్రిల్ 3న తెర్రం అటవీ ప్రాంతంలో కోబ్రా సిఆర్‌పిఎఫ్ బలగాలను ఉసిగొల్పి త్రిశూల వ్యూహంలో బందించి దాడికి పాల్పడి 23 మందిని హతమార్చాడు. సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్ర కర్మను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తిని మాటువేసి హతమార్చాడు. పామేడు ఘటనలో హిడ్మా ప్రమేయం ఉందా అని పోలీసులు కూపీలాగుతున్నారు. దండకారణ్యాన్ని షెల్డర్ జోన్ ఏర్పాటు చేసుకొని పిఎల్ జీఏకి నాయకత్వం వహిస్తున్న హిడ్మా మరోసారి చర్చాంశనీయంగా మారాడు.

### -రంగంలోకి కేంద్ర, రాష్ట్ర ఇంటిలిజెన్సీ సంస్థలు...?

పామేడు ఘటన నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ఇంటిలిజెన్సీ సంస్థలు రంగంలోకి దిగాయి. మావోయిస్టులు ఉపయోగించిన రాకెట్ లాంఛర్‌లు ఎక్కడవి, వారికి ఎవరెవరితో సత్సంబంధాలు ఉన్నాయి అన్నకోణంలో విచారణ చేస్తున్నట్లు తెలిసింది. గతంలో మావోయిస్టులకు ఆయుధ సామాగ్రిని చేరవేసిన వ్యక్తులపై నిఘా ఉంచారు. గతంలో మావోయిస్టులకు డ్రోన్‌లు సరఫరా చేస్తు పోలీసులకు చిక్కిన వారిని స్థానిక పోలీసులు పట్టు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ(నేషనల్ ఇన్వెస్ట్‌గేషన్ అథారిటీ) అప్పగించిన విషయం విధితమే. గత మూడు నెలల క్రితం ఎన్ఐఏ బృందం చర్ల, పామేడు తదిరత ప్రాంతంలో వచ్చి సోదాలు చేశారు. తాజాగా మావోలు ఉపయోగించిన రాకెట్ లాంఛర్‌లు ఎక్కడ నుండి వచ్చాయన్న కోణంలోను విచారణ సాగే అవకాశం లేకపోలేదు.

# కల్తీ కల్లోలం కొనసాగుతున్నది

(మొదటి పేజీ తరువాయి..)

ఆరోపణలు. ఆ తరువాత జరిగిన విదేశీ దిగుమతుల సంగతి తరువాతి రోజుల్లో వస్తుంది దాన్ని పక్కనపెడితే ఇప్పుడు రగులుతున్న కల్తీ పామాయిల్ మొక్కల కల్లోలం పెద్దదుమారాన్నే రేపబోతున్నది. ఎందుకంటే ఈ తీవ్రత అంతలా ఉన్నది. అనేకమంది రైతుల తోటల్లో పెద్దసంఖ్యలో "ఆఫ్‌టైప్‌ప్లాంట్స్" నాటుకున్నాయి. గరిష్ఠంగా ఆరేళ్ళ వయసొచ్చాకగానీ, ఈ అనర్ధాన్ని కనిపెట్టలేకపోయారు. దీంతో జరగాల్సిన నష్టమంతా జరిగిపోయింది. ఇప్పుడు రైతుకి దిక్కెవరు. ఎంతిస్తే మాత్రం వాళ్ళకి న్యాయం జరుగుతుంది. ఈ సమస్యమీద ఆందోళనలు ఊపందుకుంటున్నాయి. తగిన పరిహారం కోసం బాధితులు రోడ్డెక్కేందుకు సిద్ధపడుతున్నారు. తెలంగాణా ఆయిల్‌ఫెడ్ ఈ సమస్యని ఎలా ఎదుర్కొంటుందో చూడాలి.

### ఎపి హైకోర్టు తీర్పు పూర్తి పాఠం:

ఆంధ్రలోని చింతలపూడి మండలంలో 2014 లో నాటుకున్న పామాయిల్ మొక్కలు నిర్వీర్యమయ్యాయి. దీంతో 20 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేసిన 10మంది బాధిత రైతులు ఎపి హార్టికల్చర్ కమీషనర్ కి ఫిర్యాదు చేయగా, శాస్త్రీయ అధ్యయనానంతరం ఎకరాకు రూ.3.69 లక్షల నష్టపరిహారమివ్వాలని ఈ మొక్కలు అందించిన గోద్రెజ్ కంపెనీని ఆదేశించారు. ప్రొసీడింగ్ నెంబర్: ఎన్ఎఫ్ఎస్ఎం-ఓపి/2020/తేది: 10.10.2023 ప్రకారం కమీషనర్ ఈ మేరకు ఆదేశించారు. దీన్ని సవాల్ చేస్తూ గోద్రెజ్ వారు రిట్‌పిటిషన్ నెంబర్:28368/2023 ద్వారా హైకోర్టుని ఆశ్రయించారు. ఇందులో పిటిషనర్ వాదన ఇలా ఉన్నది. "తాము పామ్‌ఎలైట్ అనే విదేశీ కంపెనీ నుంచి 13.08.2013-03.09.2013 తేదీల్లో మొత్తం 2లక్షల సీడ్‌లింగ్స్ కొనుగోలు చేశామని, ఇందులో పక్కా క్వారెంటైన్ పరీక్షల అనంతరం 1,76,500 స్ప్రౌట్స్ క్వాలిటీవిగా ధృవపడినందున మొత్తం 1200 హెక్టార్లకు మొక్కలు సరఫరా చేశాము. చింతలపూడి మండలంలోనూ ఈక్రమంలో 250 హెక్టార్లకు ఇవ్వగా.,దాన్లో 20 హెక్టార్ల విస్తీర్ణంలోని పామాయిల్ మొక్కలకు ఈసమస్య వచ్చింది. ఏడెనిమిదేళ్ళ వయసొచ్చినా కాపురాలేదనే ఫిర్యాదులు నమోదయ్యాయి. తాము నిర్ణీత పద్ధతిలో పరిహారం ఇవ్వడానికి సిద్ధం. కానీ ఇంత పెద్దమొత్తంలో కాంపెన్‌సేషన్‌ని నిర్ధారించేందుకు కమీషనర్ ఆఫ్ హార్టికల్చర్ వారికి జ్యురిడిక్షన్ లేదు" స్థూలంగా ఇది పిటిషనర్ డిఫెన్స్. ఐతే ఈ కంపెనీ తాము తమవైపునుంచి బాధితులను ఆదుకోవడానికి 5 పాయింట్లను హైకోర్టుముందుంచింది. అవేమంటే 1). పిచ్చిపామాయిల్ మొక్కలను (శాప్‌లింగ్స్) తొలగించే పక్షంలో వాటి స్థానంలో తిరిగి మంచివాటిని నాటుకోవడానికి ఉచితంగా సీడ్‌లింగ్స్ అందిస్తాం. 2). అప్‌రూటింగ్ చార్జెస్ సమకూరుస్తాం. 3). రవాణా-మొక్కల నాట్లకు అయ్యే ఖర్చు భరిస్తాం. 4). అంతకుమునుపు పనికిరాని మొక్కలకు పెట్టిన పోషకాలు ఇతర నిర్వహణా ఖర్చులను నాలుగేళ్ళ కాలానికి అందిస్తాం. 5).స్ప్రౌట్స్ సరఫరా చేసిన ఏదైతే విదేశీ కంపెనీ పామ్‌ఎలైట్ ఉందో.,వాళ్ళు మాకు అగ్రిమెంట్‌లో ఇచ్చిన కండిషన్ల మేరకు వారుకూడా ఏదేని పరిహారమిస్తేకనుక దాన్ని కూడా బాధిత రైతుకే బదిలీ చేస్తాం. ఇది గోద్రెజ్‌వారు చెప్పిన విషయం. ఇరు పక్షాల వాదనలు విన్నాక న్యాయస్థానం తీర్పు చెప్పింది. అయితే కమీషనర్ 10.10.2023 నాడు ఇచ్చిన నష్టపరిహార ఆర్డర్‌ని "సెటెసైడ్" చేస్తూ పిటిషనర్ వాదనను సమర్ధించింది. అంటే పైన ఏదైతే 5 పాయింట్లు మెన్షన్ చేశారో దానికి ఆమోదముద్ర పడినట్లే. నేరుగా మాట్లాడుకోవాలంటే ఈ తీర్పు ప్రకారం ఎకరాకు రూ.3 లక్షల చిల్లర పరిహారం దక్కదు. మహా అయితే ఓ లక్షన్నర వస్తుందేమో. కాకపోతే సింగిల్ జడ్జి నిర్ణయంమీద దీనిపై తదుపరి అప్పీళ్ళు గట్రా ఉంటాయి కదా. ఇదిప్పుడే తేలిది కాదు. కాకపోతే తెలంగాణాలోని తాజా కల్తీ పామాయిల్ సంక్షోభ నేపథ్యంలో ఆ తాజా తీర్పుని ప్రస్తావించడంతో ఓ ఔచిత్యం ఉంది. ఏంటంటే బాధితులు ఆశించినంత కాకున్నా.,ఎంతో కొంత నష్టపరిహారాన్ని చెల్లించాల్సిన బాధ్యత ఖచ్చితంగా తెలంగాణా నూనెగింజల సమాఖ్యమీద పడబోతున్నదనేది గ్రహించాలి. ఐతే అ కల్తీలు ఎంత విస్తీర్ణంలో విస్తరించాయో.,పరిహారం ఇవ్వడం మొదలెడితే ఎన్నివందల మంది బయటికి వస్తారో.,వీళ్లందరినీ మోయడం సాధ్యమేనా.,అనే ప్రశ్నలకు భవిష్యత్తే సమాధానం చెప్పాలి.



### హెచ్‌ఓ పిడి రమణ వ్యాఖ్యల సంకేతమేమి:

బుధవారం నాడు ఉద్యానవన ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ సత్తుపల్లి మండలంలోని నారాయణపురం పరిసరాల్లో పామాయిల్ తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చేసి వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆఫ్‌టైప్ ప్లాంట్స్ పెద్దఎత్తున ఉన్నాయని, పరిస్థితి తీవ్రతను తాను పై అధికారులకు నివేదిస్తానన్నారని.,ఓ పత్రిక రాసింది. అంటే కల్లోలం నిజమేనని అధికారులే అంగీకరిస్తున్నారన్నమాట. నిజమే రైతులు కూడా అన్నిరకాలుగా సిద్ధపడుతున్నారు. ముందుగా పరిహారం కోరబోతున్నారు. వల్లకాని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలకు ఉప క్రమించేందుకు సాధనాలు పోగేసుకుంటున్నారు.



# తమ్మినేనికి మంత్రి పొంగులేటి పరామర్శ

ఖమ్మం,జనవరి 18, ప్రభాతవార్త ః

లంగ్స్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ హైదరాబాద్ లోని ఎఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరామర్శించారు. తమ్మినేని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునేలా కృషి చేయాలని డాక్టర్లకు సూచించారు. మంత్రి పొంగులేటి వెంట ఖమ్మం జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబు తదితరులు ఉన్నారు.

# గిరిజన గురుకుల కళాశాల సీఈవోలో ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :



తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల (సీఈవో)లో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరం నందు ఎంపీపీ, బైపీసీలో అడ్మిషన్ కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం. దేవదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2024 సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవ్వనున్న తెలంగాణ రాష్ట్ర గిరిజన బాలబాలికలు, ఆన్‌లైన్ ద్వారా తమ ధరఖాస్తులను సమర్పించాలని సూచించారు. భోధన ఆంగ్ల మాధ్యమంలో ఉండునని, ప్రవేశం పొందిన వారికి ఇంటర్‌తో పాటు, ఐఐటీ -జేఈఈ, నీట్ మొదలగు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణతో పాటు, చక్కని సదుపాయాలు కల్పించబడునని వెల్లడించారు. గతంలో ఈ కళాశ్రాలలో చదివిన అనేకమంది బాలికలకు ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్, జీఎఫ్‌టీఐ, ఐఐఎస్ఈఆర్, సెంట్రల్ యూనివర్సిటీ సీట్లు సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రవేశ ప్రకటన పూర్తి వివరాల కోసం డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ. టీజీటీడబ్ల్యూగురుకులం.తెలంగాణ.జీవోవి.ఇన్ లేదా హెచ్‌టీటీపీ:// టీటీడబ్ల్యూఆర్ఈఐఎస్‌సీవోసీ.సీజీజీ.జీవోవి.ఇన్/ వెబ్‌సైట్ ను సంప్రదించాలని తెలిపారు. ధరఖాస్తు ఫీజు రూ.200లు అని, ధరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ ఫిబ్రవరి 5వ తేదీ అని పేర్కొన్నారు.

# కల్యాణలక్ష్మీ పథకం పేద ప్రజలకు వరం

**- చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూనంనేని**

చుంచుపల్లి, జనవరి 18 - ప్రభాతవార్త:



పేదరికంలో తమ ఆడపిల్లలకు వివాహం చేయలేని స్థితిలో ఉన్న తల్లిదండ్రులకు కల్యాణలక్ష్మీ పథకం వరం లాంటిదని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని కమ్మ కల్యాణ మంటపంలో 9 మంది లబ్దిదారులకు రూ.9 లక్షల విలువైన కల్యాణలక్ష్మీ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం అమలు చేసిన షాదీముబారక్, కల్యాణలక్ష్మీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరింత మెరుగుపర్చి అమలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదావత్ శాంతి, తహసీ ల్దార్ కృష్ణ, సర్పంచ్ గోవిందు, రెడ్డి రాము, సుగుణ, పద్మ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఆరీఫ్‌ఖాన్, భాగం మహేశ్వరరావు, వంగా వెకంట్, రాంజి, గుండు శ్రీరను, యాంద్ర మహేష్‌లు అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21,22,23వ తేదీలలో దుమ్ముగూడెం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు, ఈ నెల 20వ తేదీలోగా తమ టీం పేర్లను అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం మండలం క్రీడాకారులు మాత్రమే ఈ టోర్నమెంట్లో పాల్గొనాలని, సొంత టీంలు మాత్రమే పాల్గొనాలని, ఒక టీంలో పాల్గొనే క్రీడాకారుడు వేరే టీంలో ఆడుటకు అనర్హుడని, నేషనల్ ప్లేయర్స్ ఈ టోర్నమెంట్లో ఆడరాదని, నిర్వహక కమిటీ నిర్ణయించిన నిబంధనలకు లోబడి ఆ టోర్నమెంట్లో పాల్గొనాలని, ఎంట్రీ ఫీజు ఏమీ లేదని, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా నగదు, షీల్డులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫైనల్‌కు వచ్చే టీంలకు క్రీడా డ్రస్సును పంపిణీ చేస్తామని, ఈ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు పి. కేశవరావు ఎస్సై 9573871492,క్రిష్ణయ్య హెచ్‌సీ, 8712566478, పృథ్వీ కానిస్టేబుల్ 9704190229, క్రిష్ణారావు కానిస్టేబుల్ 8008865351 నెంబర్లను సంప్రదించాలని దుమ్ముగూడెం సీఐ క్రీడాకారులకు విజ్ఞప్తి చేశారు.

## పట్టభద్రులు, గ్రాడ్యుయేట్ ఓటును నమోదు చేసుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికల్లో పాల్గొనేందుకు దుమ్ముగూడెం మండలానికి చెందిన పట్టభద్రులు గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోవాలని దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకు ముందు నమోదు చేసుకున్న పట్టభద్రులు కూడా మరలా పట్టభద్రుల ఓటర్‌గా నమోదు చేసుకోవాలని, ఓటర్‌గా నమోదు చేసుకునేందుకు అర్హతలు 01.11.2020 కంటే ముందుగా పట్టభద్రులై ఉండాలని, నమోదు చేసుకోవడానికి చివరి తేదీ 06.02.2024 అని ఆయన తెలిపారు. పట్టభద్రుల ఓటరు నమోదుకు కావాల్సిన పత్రాలు, ఓటర్ కార్డ్ (ఎపిక్ నెంబర్), ఆధార్‌కార్డ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, డిగ్రీ, డిప్లమా సర్టిఫికేట్, మొబైల్ నెంబర్, ఈ మెయిల్ ఐడీ, నమోదు చేసుకొనుటకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు విధాలుగా చేసుకోవచ్చునని, ఆఫ్‌లైన్ నమోదుకు వివరాలతో నింపిన అప్లికేషన్ (ఫాం 18)తో పాటు పైన పేర్కొన్న పత్రాలు జత చేసి, జిల్లా కలెక్టర్, సహాయ ఓటరు నమోదు అధికారి తహసిల్దార్ దుమ్ముగూడెం, డిజిగ్నేటెడ్ అధికారి ఎంపీడీవో దుమ్ముగూడెం వారికి సమర్పించాలని దుమ్ముగూడెం తహసిల్దార్ తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

పినపాక, జనవరి 18, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని మండల టిడిపి శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి టిడిపి మండలాధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ అని అన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు కిలో బియ్యం ఒక్క రూపాయికే ఇచ్చి పేదల కడుపు నింపిన మహానుభావుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి నాగేశ్వరరావు గౌడ్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఒలంపియాడ్‌లో బ్రిలియంట్ విద్యార్థుల ప్రభంజనం

సారపాక ప్రభాతవార్త:



గత నెలలో ఎస్ఆర్ఎఫ్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి మ్యాథ్స్, సైన్స్ విభాగాల్లో ఒలంపియాడ్ పరీక్షలో బ్రిలియంట్ విద్యార్థులు ఉత్తీర్ణులై పేస్ టు ఒలంపియాడ్ పరీక్షకు భవ్యశ్రీ, ఆనంద వర్షిని, ప్రవల్లిక, సాయినాథ్, అఫీఫా, హర్షిత, ధనుష్, రాజ్ దీప్ రెడ్డి, జ్యోతిర్మయి, శంకర్ కృష్ణ, జీవన్, జగదీష్, అస్ఫాన్, భవ్యశ్రీ, ఉజ్జయిని, సాత్విక ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ విద్యార్థుల్ని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఫేస్ టూ ఒలంపియాడ్ పరీక్షకు ఎన్నికైనందుకు ఎంతో గర్వంగా ఉందని, ఫేజ్ -2లో కూడా ఉత్తీర్ణులై ఒలంపియాడ్ ఫైనల్‌కు చేరుకోవాలని ఆయన కోరారు. నేటి పోటీ ప్రపంచంలో అన్ని రంగాలలో ముందుండాలంటే ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను కనపరిచేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని, కనుక ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పోటీ పరీక్షల్లో పాల్గొని, మీ యొక్క ప్రతిభను చాటి చెప్పి మీ తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్‌లోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు అర్హులైన మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించారు. ఆసక్తి కలిగిన అర్హులైన విద్యార్థులు ఈనెల 18 నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.గీతా జ్యోతి సూచించారు. టెమీస్ అధికార వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. మైనార్టీలు(ముస్లింలు, క్రైస్తవులు, పార్సీలు, జైనులు, సిక్కులు, బౌద్ధులు), మైనార్టీయేతర(ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీలు) కమ్యూనిటీల నుండి అర్హులైన అభ్యర్థులు టెమీస్ మొబైల్ యాప్ ద్వారా బూర్గంపహాడ్ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలల్లో 5వ తరగతి మైనార్టీల ప్రవేశాలు 2024-25 విద్య సంవత్సరానికి 5వ తరగతిలో మైనార్టీలకు ఫస్ట్ కమ్ ఫస్ట్ బేసిస్, నాన్ మైనార్టీల కోసం లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఫిబ్రవరి 6వ తేదీలోగా లేదా రాష్ట్రంలోని ఏదైనా టీఎంఆర్ సంస్థ లేదా ఏదైనా ఇంటర్ నెట్ కేంద్రం నుండి ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాల కోసం టెమీస్ అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించవచ్చన్నారు. లేదా రాష్ట్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూషన్ల జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, పాఠశాల ప్రిన్సిపాల్ 7995057880 నెంబర్‌కు సంప్రదించవచ్చన్నారు.

## డ్రైనేజీ, ట్రాఫిక్, పారిశుధ్య సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎంపిఓ వెంకటేశ్వరరావు

పినపాక, జనవరి 18, ప్రభాతవార్త



మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలతో పాటు ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల పంచాయతీ అధికారి కె.వెంకటేశ్వరరావు అన్నారు. గత కొద్దిరోజుల నుంచి ఇ.బయ్యారం పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆక్రమిత రహదారి విస్తరణ పనులను స్వయంగా ఎంపిఓ వెంకటేశ్వరరావు పర్యవేక్షిస్తున్నారు. కొంతకాలంగా వ్యాపారుల ఆక్రమణకు గురైన రహదారిని తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చే క్రమంలో విస్తరణ పనులు పంచాయతీ అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్నాయి. డ్రైనేజీ సమస్యలు, ప్రధాన రహదారి ఆక్రమణకు గురి కావడంతో స్థానికులు, వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. సమస్యకు స్పందించిన మండల పంచాయతీ అధికారి కె.వెంకటేశ్వరరావు రెవెన్యూ, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో రహదారి పనులను చేపట్టారు. ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డు నుంచి ఏటూరు నాగారం, ప్రధాన రహదారి వెంబడి ఇరువైపులా 20 అడుగులు, అదేవిధంగా ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డు నుంచి వయా కరకగూడెం తాడ్వాయ్ వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా 15 అడుగుల వెడల్పు ఆక్రమిత స్థలాన్ని యంత్రాల సాయంతో విస్తరణ పనులు చేపట్టారు. స్థానికులు, వ్యాపారస్తులు, ప్రయాణీకులు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపినందుకు ఎంపిఓ కె.వెంకటేశ్వరరావు గ్రామ పంచాయతీ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రహదారి విస్తరణ పనులను స్వాగతిస్తున్నాం

### వర్తక సంఘం అధ్యక్షులు వాసం సంతోష్

పినపాక, జనవరి 18, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో మండల పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డు వర్తక సంఘం తరుపున స్వాగతిస్తున్నామని వర్తక సంఘం అధ్యక్షులు వాసం సంతోష్ అన్నారు. ఇ.బయ్యారం పంచాయతీ పరిధిలోని ఉప్పాక బ్రిడ్జి నుంచి పోలీసు స్టేషన్, క్రాస్‌రోడ్డు నుంచి సహకార సంఘం కార్యాలయం వరకు ఆక్రమిత దుకాణాలు తొలగించడం వలన ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందన్నారు. విస్తరణ పనుల్లో అందరినీ సమానంగా చూడాలని ఎంపిఓకి వివరించినట్లు ఆయన తెలిపారు. స్థానిక ప్రజలకు మంచినీటి సరఫరా, వీధిలైట్లు సౌకర్యం కల్పించాలని వర్తక సంఘం తరుపున మండల పంచాయతీ అధికారిని కోరారు.

## ఇంటింటా అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

### 22న గ్రామ గ్రామ పండుగ వాతావరణంలో జరుపుకోవాలి

### డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:

ఈ నెల 22న అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కామేపల్లి మండలం బండిపాడు, రాయిగూడెం,రుక్కితండా గ్రామాలలో అయోధ్య నుండి వచ్చిన పవిత్రమైన అక్షింతలను భక్తిశ్రద్ధలతో గురువారం ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ గ్రామంలోని ప్రజలతో పాటు జైశ్రీరామ్ నినాదాలతో గ్రామంలో ఇంటింటికి తిరిగి అక్షింతలు పంపిణీ చేశారు. అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ....దాదాపు 500ల సంవత్సరాల తర్వాత శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో తిరిగి రామాలయం పునర్నిర్మించబడుతుందని, లోక కళ్యాణార్థం బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట ఈ నెల 22న జరుగుతుందని, ఆ రోజున దేశంలోని ప్రతి పట్టణాల్లో గ్రామాలలో వాడవాడలా ఒక పండుగ వాతావరణం లాగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి 2గ్రామాల చొప్పున అక్షింతలు పంపిణీ జరుగుతుందని, ప్రాణప్రతిష్ట జరుగుతున్న రోజున వాటిని ఇంట్లో తయారు చేసుకున్న అక్షింతలను కలిపి దేవాలయానికి తీసుకువెళ్ళి పూజా కార్యక్రమం జరుపుకొని ఇంటికి తీసుకువెళ్ళి దేవుని పటం దగ్గర ఉంచుకోవాలని, శుభకార్యాలు జరుపుకున్నప్పుడు అక్షింతలను ఉపయోగించు కోవాలని సూచించారు. బానోత్ నర్సింహనాయక్, మేకల లక్ష్మీనారాయణ, కొప్పుల వెంకన్న, పరిమిశెట్టి సాంబయ్య, బండి లక్ష్మీ నర్సు, బండి ఉపేందర్, కొప్పుల రాధమ్మ, గుగులోతు రవి, మేకల మహేష్‌బాబు, తదితరులున్నారు.




# యూసుఫ్ కప్ విజేత గుంటుపల్లి భద్రాచలం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత 16 సంవత్సరాలుగా మిత్రుని జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్నటువంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి బ్యాటింగ్ చేసిన స్కై లెవల్ బూర్గంపహాడ్ జట్టు 15 ఓవర్లకు గాను 8 వికెట్ల నష్టానికి 129 పరుగులు చేసింది. 130 పరుగుల విజయం లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన గుంటుపల్లి ఎలెవన్ భద్రాచలం జట్టు 13.2 ఓవర్లలో 2 వికెట్ల నష్టపోయి 130 పరుగులు చేసి విజయం సాధించి, 16వ యూసుఫ్ కప్‌ని కైవసం చేసుకుంది. 82 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచిన గుంటుపల్లి ఎలెవన్ భద్రాచలం ప్లేయర్ ప్రేమ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ప్రేమ్ భద్రాచలం, బెస్ట్ బ్యాట్స్మెన్ రాజు భద్రాచలం, బెస్ట్ బౌలర్ మంద ప్రసాద్, బెస్ట్ కీపర్ వెంకీ బూర్గంపహాడ్, బెస్ట్ ఫీల్డర్ జోంటీ బూర్గంపహాడ్, బెస్ట్ ఆల్‌రౌండర్ పండు బూర్గంపహాడ్ వ్యక్తిగత ట్రోఫీలు




గెలుచుకున్నారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి బూర్గంపహాడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇన్ని రోజులు ఇంత సక్సెస్ ఫుల్‌గా నిర్వహించిన ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సిరిపరపు స్వప్న, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, ట్రోఫీ స్పాన్సర్ దేగల రాజు యాదవ్, మొదటి నగదు బహుమతి ప్రదాత సొసైటీ డైరెక్టర్ బొల్లు రవికుమార్, ద్వితీయ నగదు బహుమతి ప్రదాత గుంటుపల్లి రామకృష్ణ, స్పాన్సర్స్ ముత్యాల కిషోర్, షేక్ సాదిక్, ఎండి.నజీరుద్దీన్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఎండి.సోహెల్ పాషా, గోనెల నాని, భజన సతీష్, గోనెల సర్వేశ్వరరావు, భజన ప్రసాద్, షేక్ అబ్దుల్ సలీం, కన్నబోయిన సారధి, సత్తిపండు, బబ్బు రాయుడు, శనగ కిషోర్, మంద ప్రసాద్, అనిల్ చౌదరి, నాగరాజు, క్రికెట్ క్రీడాకారులు, క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్‌కు ఘననివాళులు అర్పించిన టీడీపీ నాయకులు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా గురువారం కూనవరం రోడ్డులో గల ఎన్‌టీఆర్ విగ్రహానికి భద్రాచలం తెలుగుదేశం నాయకులు, అభిమానులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడుసుమల్లి జగదీష్, కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, రాజారం, అబ్బినేని శ్రీనివాస్‌లు మాట్లాడుతూ .. తెలుగుజాతి ఖ్యాతిని, గౌరవాన్ని తెలుగుజాతి చరిత్రను ప్రపంచానికి తెలియజేసిన మహనీయుడు ఎన్‌టీఆర్‌ను అని కొనియాడారు. ఆయన సేవలను సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మోతుక్కూరు ఎవరయ్య, చావ లక్ష్మినారాయణ, ప్రకాష్‌రావు, కాకర్ల శర్మ, రామోజీ రవికుమార్, రేపాక రాంబాబు, బోడపూడి రవి, నూతలపాటి దాసయ్య, అచ్యుతరావు, కిరీటి బత్తుల శ్రీనివాస్, పోటు వెంకటేశ్వరరావు, కొడాలి చంటి, మహిళలు, చుక్కమ్మ, మణి, గౌతమి, రమణ, కుమారి, మేరీ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్స్‌లో వంట చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి



**-వంట కుక్ వర్క్‌షాపులో ప్రిన్సిపాల్ ఎం.దేవదాస్**

భద్రాచలం, ప్రభాతవార్త :

ప్రభుత్వ గిరిజన గురుకుల జూనియర్, డిగ్రీ, మినీ గురుకులం, ఈఎంఆర్ఎస్ఎస్‌లలో పనిచేస్తున్న వంట కుక్‌లు ఆయా పాఠశాలలు, కళాశాలల హాస్టల్స్‌లో వంటలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు సూచించారు. గిరిజన గురుకుల సెక్రటరి ఆదేశాల మేరకు, ఆర్‌సీవోటీ వెంకటేశ్వరరాజు పర్యవేక్షణలో భద్రాచలం గిరిజన గురుకులంలో ఆయా విద్యా సంస్థలకు సంబంధించిన వంట కుక్‌ల వర్క్‌షాప్ గురువారం జరిగింది. ఈ సందర్భంగా వర్క్‌షాపులో ప్రిన్సిపల్ పాల్గొని ప్రసంగించారు. వంటగదిని వంట చేయడానికి ముందు శుభ్రపరిచిన తరువాత వంట ప్రారంభించాలని తెలిపారు ఎప్పుడు ఉతికినా, శుభ్రమైన బట్టలతనే ధరించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వంట కుక్ ట్రైనీలు జే.నాగరాజు, ఎం.భద్రు తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల దేవాలయం హుండీ లెక్కింపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయ హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు. భద్రాచలం దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. గత సంవత్సరం 17.04.2023 నుండి 18.01.2024 వరకు 276 రోజుల హుండీ ఆదాయం రూ.18,52,402లుగా ఆదాయం సమకూరింది. యూఎస్ఏ 2 డాలర్స్‌లు, మలవి 50 క్వాచాలు ఉన్నాయి. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఏఈవోలు శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణ, సూపరింటెండెంట్‌లు నిరంజన్‌కుమార్, కత్తి శ్రీనివాస్, పర్ణశాల దేవాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టీఆర్ వర్ధంతి వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టీ.రామారావు 28వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామంలోని టీడీపీ జెండా దిమ్మ వద్ద ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కొమరం దామోదర్‌రావు మాట్లాడుతూ .. భూలోకంలో నీరు, నిప్పు, గాలి, ఆకాశం ఉన్నంత వరకు ఎన్‌టీఆర్ పేరు చిరస్థాయిగా ఉంటుందని, పేద వర్గాలకు రాజకీయ అవకాశాలు ఇచ్చిన మహా వ్యక్తి అని కొనియాడారు. అనంతరం దుమ్ముగూడెం పీహెచ్‌సీలోని రోగులకు పాలు, పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కెల్లా వేణుగోపాల్, నల్లోరి వీర్రాజు, కొత్తూరి ప్రవీణ్, నల్లూరి మహేష్, శ్రీనివాస్, పూనెం, భద్రయ్య, శ్యామల రఘువయ్య, కల్లూరి శివ, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిబాధిత కుటుంబానికి చేయూత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామంలో బుధవారం అగ్నిప్రమాదం సంబవించి సర్వం కోల్పోయిన కారం రామకృష్ణ కుటుంబానికి పలువురు చేయూత అందించారు. సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అలాగే టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను పరామర్శించి నిత్యావసర వస్తువులు, వంట పాత్రలను అందించారు. అలాగే మారాయిగూడెం గ్రామానికి చెందిన సమ్మక్క సారక్క దేవాలయ దేవరబాలలు సోడి శాంతమ్మ, మడకం అచ్చమ్మలు, గ్రామపెద్దలు అపకా వీర్రాజు, సలీం, రామారావు ,ధర్మయ్య, సర్పంచ్ తిరుపతిరావు, బియ్యం, కొంత ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు.



## గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ సేవలు మరువలేనివి

**-ఉపసర్పంచ్ సోందే గోవింద్**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గం పహాడ్ మండలం బత్తులనగర్ గ్రామంలోని నిరుపేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవలు మరువలేనివని కృష్ణ సాగర్ ఉపసర్పంచ్ అన్నారు. మణుగూరు మండం, బూర్గంపహాడ్ మండలంలోని కొమ్ముగూడెం, కమలాపురం, సమితి సింగారం, రైల్వే స్టేషన్, తోగ్గూడెం, సంద్రాల బోరు ఇలా అనేక గ్రామాలు వెళ్ళి, 400 మంది నిరు పేద విద్యార్థులకు దుప్పట్లు స్వెటర్లు, బొమ్మలు, సబ్బులు, పేస్ట్‌లు, పౌడర్స్, స్నాక్స్, గిఫ్ట్ పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులు ఉపసర్పంచ్ సొందె గోవింద్ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కుర్సం మోషె, పాస్టర్ అశోక్, ఇంచార్జ్ శామ్యూల్, మైపా సురేష్, కుంజ కృష్ణ, కొర్స సుబ్బరాజు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ఆర్డీఓ



**కల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త**

వార్త 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం కల్లూరు ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ అశోక్ చక్రవర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో వార్తకు శుభాశీస్సులు అందిస్తూ నిర్భయంగా, నిశ్చయంగా వాస్తవాలను దినపత్రిక అందిస్తూ ప్రజల మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ శ్రీనివాసరావు, డిటి వెంకటేశ్వరరావు, హరి, నవీన్, కిరణ్, షమీ, సాయి,నళిని, ఆపరేటర్ రమేష్‌తో పాటు వార్త స్టాఫ్ రిపోర్టర్ త్రిమూర్తులు, విలేకరి కాకిత రామారావు, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీ సాయి ధ్యాన మందిరంలో ఉచిత మెగా హోమియో శిబిరం



**కల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త**

గురువారం సందర్భంగా కల్లూరు పట్టణ పరిధిలో గల శ్రీ షిరిడి సాయిరాం ధ్యాన మందిరంలో గురువారం ఉచిత మెగా హోమియో శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది వైద్యపరీక్షలు చేయించుకున్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, సీజనల్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, దీపికా రెడ్డి, శ్రీజన్య, ఆలయ కమిటీ సభ్యులు కొప్పారపు బలరాం, బాలాజీ, శ్రీనివాస్, మురళి, వెంకటేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి



**కల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త**

బ్యాంక్ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపిజివిబి బ్యాంక్ మేనేజర్ ప్రసన్నకుమార్ ప్రజలను కోరారు. గురువారం మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో మేనేజర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక పద్దతుల ద్వారా అభివృద్ధి పొందాలని కోరారు. వ్యవసాయ ఋణాలు ద్వారా వడ్డీ రాయితీని పొంది సకాలంలో ఋణాలు చెల్లించి సహకరించాలని ఈ సందర్భంగా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్ ఖాతాదారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తబస్సుం, పర్యవేక్షకులు శ్రీకర్, పంచాయితీ కార్యదర్శి జినుగు ముత్తారావు, కందుల రాము, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా దినోత్సవాలపై సదస్సు




**వైరా,జనవరి18,ప్రభాతవార్త:**

వైరా నియోజకవర్గ కేంద్రంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ శంకర్‌నాయక్ పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ నెల15వ తేది నుండి ఫిబ్రవరి15వ తేది వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు అతివేగాన్ని నిరోధించి జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్లను సీట్‌బెల్ట్ ధరించాలని, వాహనాలను నడిపేటప్పుడు మద్యాన్ని సేవించరాదని కోరారు. ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే 100 డయల్‌కు ఫోన్ చేసి గాయపడ్డ వారిని వెంటనే ఆంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించాలని కోరారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్



నాయకులు ప్రెసిడెంట్ షేక్ బాబ్జాని, సెక్రటరీ ముళ్ళపాటి రంగారావు, ట్రెజరర్ షేక్ యాకూబ్, ముళ్ళపాటి వెంకటేశ్వర్లు, శీలం వెంకటరామిరెడ్డి, రేచర్ల రామారావు, పాషా, రేచర్ల విశ్వనాథం, భీముడు, వాహనదారులు, ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.




## ఎన్టీఆర్‌కు నివాళి



**బోనకల్, జనవరి 18, ప్రభాతవార్త**

స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా తెలుగు దేశం పార్టీ బోనకల్ మండల కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి, జెండా ఆవిష్కరించి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చి బడుగు, బలహీన వర్గాలకు చట్ట సభల్లో స్థానం కల్పించాన్నారు. ఈ సందర్భంగా మండలంలో అన్ని గ్రామ అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నందమూరి సత్యనారాయణ, మైనేని రవికుమార్, గంగుల శ్రీనివాసరావు, తూము పురుషోత్తం, మందా నరేంద్ర, సురేంద్ర, చంద్రప్రసాద్, రావుట్ల కోటాచారి, వెంకటాచారి, మామిళ్ల కొండల రావు, దుగ్గి భద్రయ్య, గుడారి వెంకయ్య, కంచెటి వెంకటేశ్వర్లు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, చల్లగుండ్ల శ్రీను, భూక్యా బాలకృష్ణ, ముక్కని రాము, బుజ్జి తోటపల్లి నరేస్, యంగల కాటం రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ఎన్‌టిఆర్‌కి నివాళులు

**వైరా,జనవరి18,ప్రభాతవార్త:**



వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా ఎన్‌టిఆర్ వర్ధంతిని ఘనంగా జరిపారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి మండలంలో ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ వైరా నాయకులు కాంగ్రేస్ పార్టీ నాయకుల వైరా పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుజాతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి ఎన్‌టిఆర్ అని, తెలుగువాడి ఆత్మగౌరవాన్ని దశదిశల వ్యాపింపజేసిన మహానుభావుడు ఎన్‌టిఆర్ అని అన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు కిలోకి రెండు రూపాయలు





బియ్యం ఇవ్వడం అనేది తీసి చరిత్రలోనే మరువలేనిదని వారు అన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు స్వర్గీయ ఎన్‌టి.రామారావుని తెలుగు ప్రజలు గుర్తుంచుకుంటారని వారన్నారు. తెలుగుజాతి ఆత్మాభిమానాన్ని గౌరవాన్ని నింపిన మహానుభావుడు ఎన్‌టిఆర్ అని వారన్నారు. ఎన్.రామారావు వర్ధంతి వేడుకల్లో కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని నింపిన మహానుభావుడని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని, ఆ పథకాలనే నేటి ప్రభుత్వాలు సైతం అమలు చేస్తున్నారని వారు అన్నారు. స్వరీనగయ ఎన్‌టిఆర్ అన్ని వర్గాల ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారని అనానవరు. అనంతరం వర్ధంతి సందర్భంగా మహా అన్నదాన పార్టీ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకూరు చలపతిరావు, కిలారు సురేందర్, నన్నేపల్లి ప్రదీప్, కాంగ్రేస్ నాయకులు శీలం వెంకటనర్సిరెడ్డి, తెలుగు మహిళ నాయకురాలు చావా రాణి, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.




## సాయిబాబాను దర్శించుకున్న సీఎండీ సతీమణి

*చుంచుపల్లి, జనవరి 18 - ప్రభాతవార్త:*



మండలంలోని గౌతంపూర్‌లో ఉన్న శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయానికి సింగరేణి సీఎండీ బలరాం నాయక్ సతీమణి గురువారం దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో కమిటీ సభ్యులు ఆమెకు స్వాగతం పలికారు. పూజల అనంతరం కమిటీ సభ్యులు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు పూదరి శంకర్, అనీత, సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

## ఘనంగాఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

*జూలూరుపాడు, జనవరి 18 - ప్రభాతవార్త:*



దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుజాతి ఆరాధ్యుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలో టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గుండెపుడి క్రాస్‌రోడ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఆరెం రామయ్య,తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, వడ్డే వెంకట నారాయణ, రోకటి రంగారావు, నరసింహారావు, చలమల గోవిందు, పెంటకల వీరబాబు, వెలగా చెన్నయ్య, రాంబాబు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

*జూలూరుపాడు, జనవరి 18 - ప్రభాతవార్త:*

కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అధికారులు సూచించారు. మండలంలోని జూలూరుపాడు పీహెచ్‌సీని స్టేట్ షాంపిల్ సర్వే కం ఎసిస్‌మెంట్ యూనిట్ నల్లకుంటకు చెందిన బృందం సభ్యులు సందర్శించి రికార్డులను పరిశీలించారు. డాక్టర్ సకల రెడ్డి మాట్లాడుతూ... కుష్టువ్యాధి లక్షణాలను, చికిత్స, నివారణ చర్యలను తెలియజేశారు. కుష్టువ్యాధి సాధారణంగా బ్యాక్టీరియా ద్వారా వ్యాపించేఉ వ్యాధి, మొద్దుబారిన మచ్చలను సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం కాకుండా పూర్తిగా రోగ లక్షణాలను తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టీమ్ మెంబర్లు డాక్టర్ సకల రెడ్డి, అరుణ, వెంకటేశ్వరరావు, గంగా తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న వారికి అండగా జారె

**- ఎల్‌వోసీ ద్వారా రూ.2.50**

**అందజేసి ఆదుకున్న ఎమ్మెల్యే జారె**

*చంద్రుగొండ, జనవరి 18 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండలంలో గురువారం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొని పలు సమస్యలపై అధికారులతో చర్చించిన అనంతరం మండలంలోని వివిధ కుటుంబాలను పరామర్శించి హార్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే చంద్రుగొండ మండలం బాలికుంట గ్రామానికి చెంది. డి.రమ్య నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం ఎల్‌వోసీ లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా రెండు లక్షల 50 వేల



రూపాయలను అందజేశారు. అనంతరం రావికం పాడులోని ఒక శుభకార్యంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి అదే గ్రామంలో బుధవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రైతు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోజ్జ నాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఉప్పతల ఏడుకొం డలు, ఎంపీపీ బానోత్ పార్వతి, గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చంద్రరావు, కేసబోయిన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి

**- ఏఐటీయూసీ నేత వంగ వెంకట్**

*కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:*



విధుల నుంచి నిలుపుదల చరేసిన సింగరేణి జూనియర్ అసిస్టెంట్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి వంగ వెంకట్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి వినతి పత్రాన్ని అందించారు. జూనియర్ అసిస్టెంట్లకు న్యాయం జరిగేలా చొరవ తీసుకోవాలని వినతి పత్రం అందించారు. సింగరేణి యాజమాననయం తమ నోటిఫికేషన్ ద్వారా 146 మందిజూనియర్ అసిస్టెంట్ల (ఎక్స్ టర్నల్) సంస్థలో ఉద్యోగాలు కల్పించిందని, ఇటీవలే అపాయింట్‌మెంట్ ఆర్డర్లు తీసుకొని విధుల్లో చేరారని, ఒక్కరోజు విధులు నిర్వహించిన తర్వాత ఎలాంటి కారణం లేకుండా నిలుపుదల చేశారని, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తూ వాటిని వదులుకొని సింగరేణిలో చేరిన నిరుద్యోగులను యాజమాన్యం తీరని అన్యాయం చేస్తోందని, అభ్యర్థులు కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణహే యాజమాన్యం విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణప్రసాద్, వెంకటేశ్వరుప్ల, రవి, జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్‌కు మంత్రిపదవి ఇవ్వాలి

*కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:*



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముఖ్య భూమిక పోషించినటువంటి దళిత ముద్దుబిడ్డ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వారసుడు అద్దంకి దయాకర్‌కు మంత్రి పదవి ఇవ్వాలని, లేదంటే రాష్ట్రం అగ్నిగుండం చేస్తామనని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ డిమాండ్ చేశారు. పోస్టాఫీస్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం ఎదుట నాయకులు కళ్లకు గంతలు కట్టి నిరసన తెలిపారు. బడికల పుష్పలత, పగిడిపల్లి శ్రీకాంత్, తాడి భరత్, సల్లం శంకర్, గురుమూర్తి, గుండమల లక్ష్మణ్, మైల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ఘనంగా సువర్ణపుష్పార్చన

*పాల్వంచ అర్బన్, జనవరి 18 - ప్రభాతవార్త:*




మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి దేవస్థాన ఈవో రజనీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి



108 సువర్ణ పుష్పా లతో వైభ వంగా అభిషేకం చేశా రు. అమ్మవారికి హా రతి, మంత్ర పుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకు లు నిర్వహించారు. భక్తు లు అమ్మ వారిని దర్శించి తీర్థ ప్రసా దాలు స్వీకరిం చారు. దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, ధర్మకర్తలు గంధం వెంగళరావు, దేవస్థాన అర్చకులు , సిబ్బంది పాల్గొన్నారు. ఈ నెల 25న ఆలయంలో ఛండీహోమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత

*పాల్వంచ క్రైం, జనవరి 18 - ప్రభాతవార్త:*

మోరంపల్లి బంజర నుంచి కొత్తగూడెంకు తొమ్మిది గో సంతతిలో ఒక చిన్న పెయ్యదూడ, నాలుగు ఎద్దులు, నాలుగు కోడె దూడలతో వెళ్తున్న టీఎస్ 28 టీ 6844 నంబర్ గల బండిని పాల్వంచ పోలీసులు పట్టుకున్నారు. పాల్వంచ అన్నపూర్ణ గో సంరక్షణ సమితికి వాటిని అప్పగించినట్లు ప్రధాన కార్యదర్శి ఆంజనేయశర్మ తెలిపారు.



# తుపాకులతో వన్యప్రాణుల వేట

ములకలపల్లి, జనవరి 18 ప్రభాతవార్త : వేటగాళ్లు తుపాకులతో అడవిని జల్లెడ పడుతున్నారు. ములకలపల్లి మండలంలోని స్థానికుల సహకారంతో పెద్ద ఎత్తున తుపాకులతో వేటగాళ్లు అడవుల్లో చొరబడుతున్నారు. యధేచ్ఛగా వన్యప్రాణులను వేటాడుతూ బలి తీసుకుంటున్నారు. ములకలపల్లి మండలం తాళ్లపాయ గ్రామ సమీపంలో ఒక జీడిమామిడి తోటలో గురువారం తెల్లవారుజామున కొందరు వేటగాళ్లు దుప్పిని వేటాడి దాని మాంసం పోగులు వేసుకున్న ఆనవాళ్లతో పాటు దుప్పి తోలు సైతం జీడిమామిడి చెట్టు కొమ్మకు



వేలాడదీసిన సంఘటనతో ఈ ప్రాంతంలో సంచలనంగా మారింది. మండలంలో అనేక గ్రామాలు, పంట చేలు అడవికి దగ్గరగా ఉండటం కారణంగా వేటగాళ్లు యధేచ్ఛగా ఇక్కడి స్థానికుల సహకారంతో అడవిలోకి చేరి వన్యప్రాణులను అంతమొందిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వన్యప్రాణులను వేటాడేవారిని పోలీసులు, సంబంధిత శాఖ అధికారులు గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని, అంతేకాకుండా అడవిలో వన్యప్రాణులను కాపాడాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.




## ఎస్ఎస్ఓను వెంటనే బదిలీ చేయాలి

**- బీఎస్పీ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్**

కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి దీర్ఘకాలికంగా విధులు నిర్వహిస్తున్నారని, వెంటనే ఆయనను బదిలీ చేయాలని, అదే విధంగానిబంధనలకు విరుద్ధంగా నియామకాలు చేపడుతున్న ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ జోనల్ ఇంచార్జి యెర్రాకామేష్ డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి ఏరియా జీఎం కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం వినతి పత్రాన్ని అందించారు. సింగరేణి నియమ నిబంధనల ప్రకారం కీలకమైన ఏరియా సెక్యూరిటీ అధికారిగా కొనసాగుతున్న వారిని నిర్దేశించిన కాలపరిమితి అయిపోగానే, బదిలీ చేయకపోవడం వల్ల ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ వారితో కలిసి నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. అదే విధంగా నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు చేపడుతున్న ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శనిగరపు నిరంజన్‌కుమార్, సాయి, మాలోత్ వీరు నాయక్, అల్లకొండ శరత్, సందీప్‌లు పాల్గొన్నారు.

## 8.015 కేజీల గంజాయిని పట్టుకున్న చంద్రుగొండ పోలీసులు

**- వివరాలు వెల్లడించిన సిఐ శ్రీనివాసరావు**

చంద్రుగొండ, జనవరి 18 - ప్రభాతవార్త:

అక్రమంగా తరలిస్తున్న నిషేధిత 8.015 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు జూలూరుపాడు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై పురుషోత్తం, చంద్రుగొండ పోలీస్ సిబ్బంది హెచ్‌సీ ఆదినారాయణ, పీసీలు శివశంకర్, రాంబాబులతో కలిసి సాయికృష్ణ పెట్రోల్ బంక్ వద్ద బుధవారం వాహనాలు తనిఖీ చేస్తున్నారు. రాత్రి 8 గంటల సమయంలో వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన డిగ్రీ విద్యార్థి వరదయపల్లి గణేష్, చింతూరు మండలానికి చెందిన డిగ్రీ విద్యార్థి గోపి మంజునాథన్‌లు కొత్తగూడెం నుంచి బైక్‌పై యెర్రగుంట వైపుగా వెళ్తున్నారు. వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి ఉండటం గమనించి వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 8.015 కేజీల గంజాయిని పట్టుకొని వారిని అదుపులోకి తీసుకున్నామని, వాటి విలువ రూ.16 లక్షలు ఉంటుందని చెప్పారు.



## లెప్రసీ వ్యాధిపై ఆశాలకు అవగాహన

ములకలపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:



ములకలపల్లి మంగపేట పీహెచ్‌సీని రాష్ట్ర లెప్రసీ శాఖ నుంచి శాంపిల్ సర్వే, అసిస్టెంట్ యూనిట్ జిల్లా లెప్రసీ అధికారులతో గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించి అనంతరం ఆశాలను పీహెచ్‌సీకి పిలిపించి లెప్రసీ వ్యాధిపై అవగాహన కల్పించారు. లెప్రసీతో బాధపడే వారు తీసుకోవాల్సిన విషయంపై ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రస్తుతం చికిత్సలో ఉన్న వారిని పిలిపించి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ రాష్ట్ర, జిల్లా ప్రతినిధుల బృందంతో పాటు పీహెచ్‌సీ వైద్యులు సాయికల్యాణ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భద్రమ్మ, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశాలు పాల్గొన్నారు.

## 'వార్త' పత్రిక ఒక సంచలనం

**- నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు తూము చౌదరి**

లక్ష్మీదేవిపల్లి, జనవరి 18 - ప్రభాతవార్త:



ప్రజల సమస్యలను పరిష్కారానికి, అవినీతి, అక్రమాలను బట్టబయలు చేస్తూ వార్త పత్రిక ఒక సంచలనం సృష్టిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తూము చౌదరి అన్నారు. 2024 నూతన సంవత్సరానికి సంబంధించిన వార్త పత్రిక క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. నిత్యం ప్రజల సమస్యలను పరిష్కారం కోసం పాటుపడుతున్న వార్త పత్రిక రానున్న రోజుల్లో మరింత ముందుకు సాగాలని అన్నారు. విలేఖరులు నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ వారి సమస్యను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వార్తాపత్రిక యాజమాన్యానికి, విలేఖరులకు ఈ సందర్భంగా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూనెం శ్రీనివాస్, డీసీసీ మైనార్టీ సెక్రటరీ ఎండీ గౌస్‌పాషా, ఆయూబ్‌ఖాన్, బండ వెంకటేశ్వర్లు, సర్పంచ్ తాటి బాలకృష్ణ, ఉప సర్పంచ్ చందు, సమ్మయ్య, ఉప సర్పంచ్ హేమంత్, వార్డు సభ్యులు రమేష్, మతిన్, కృష్ణ, సూరిబాబు, రాము, వంశీలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

చుంచుపల్లి, జనవరి 18 - ప్రభాతవార్త:



మండలంలోని విద్యానగర్‌కాలనీలో గురువారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ క్యాలెండర్‌ను తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు కోల ఎల్లయ్య ముదిరాజ్, పిట్టల నర్సింగరావు ముదిరాజ్, గోపిశెట్టి శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీరాముల విశ్వనాథ్, ఆముదాల వెంకట కృష్ణారావు, మాద నాగేశ్వరరావు, పిట్టల సాయిలు, ముత్యాల రాజేష్, కోల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మీ పథకం పేద ప్రజలకు వరం

**- చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూనంనేని**

చుంచుపల్లి, జనవరి 18 - ప్రభాతవార్త:



కల్యాణలక్ష్మీ పథకం పేద ప్రజలకు వరం లాంటిదని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని కమ్మ కళ్యాణ మంటపంలో 9 మంది లబ్దిదారులకు రూ.9 లక్షల విలువైన కల్యాణలక్ష్మీ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదావత్ శాంతి, తహసీల్దార్, సర్పంచ్ గోవిందు, రెడినడ రాము, సుగుణ, పద్మ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఆరీఫ్‌ఖాన్, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## గణేష్ గుడిలోకి భక్తులకు మరలా ఎంట్రీ

కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:

దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా కొత్తగూడెం పట్టణంలోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవాలయంలో ఫ్లోరింగ్ , డ్రైనేజీ ఫినిషింగ్ పనుల నిమిత్తమై ఈ నెల 28వ తేదీ వరకు భక్తులకు ప్రవేశం కల్పించబడదని తెలియజేశామని, కానీ కొన్ని అనివార్య కారణాల చేత పై పనులను వాయిదా వేయడం జరిగిందని, భక్తులకు యధావిధిగా ఆలయ ప్రవేశం, పూజలు, దర్శనాలు, కల్పించబడుతుందని ఈవో సులోచన అన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

ములకలపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:



టీడీపీ వ్యవస్థాపకులు, ఉమ్మడి రాష్ట్ర స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతిని గురువారం నాయకులు ములకలపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తొలుత మండల టీడీపీ అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. తెలుగుప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలను ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా గుర్తుంచుకున్నారంటే ఆ మహనేత ఎన్టీఆరే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్కుమళ్ల సుధాకర్, పువ్వాళ్ల మంగపతి, కరుటూరి కృష్ణ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విధులు సక్రమంగా నిర్వహించండి

**- ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురండి**

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



**చంద్రుగొండ, జనవరి 18 – ప్రభాతవార్త:**
అధికారులు విధులు సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు దరిచేరేలా చూడాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రమైన చంద్రుగొండలో అధికారులతో ఆయన సమీక్షించారు. శాఖల వారీగా సమీక్షించి పనుల పురోగతిపై చర్చించారు. అధికారులు సమిష్టిగా పనిచేస్తే ప్రజల సమసనయల పరిష్కారం సాధ్యమవుతుందని, మిషన్ భగీరథ ద్వారా నీళ్ల అందని గ్రామాల్లో ప్రత్యామ్నాయంగా బోరు వేసుకొని నీటిని అందించాలని అన్నారు. తిప్పనపల్లి, మద్దుకూరు, రావికంపాడు గ్రామాల్లో మంచినీటి సమస్యలు ఉన్నాయని, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా చంద్రుగొండ పీహెచ్‌సీలో రెగునయలర్ స్టాఫ్ నర్సు కావాలని, సమావేశ మందిరం కావాలని వైద్యురాలు తనూజా తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలు పెంచినట్లు ఆస్పత్రిలో బోర్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జారె వైద్యురాలు తనూజని ఆదేశించారు. గ్రామాల్లో జనాభా పెరిగిపోతుంన్నారని, దానికి తగినట్లుగా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని తిప్పనపల్లి ఉపసరనపంచ్ ధరావత్ రామారావు ఎమ్మెల్యేను కోరారు. చంద్రుగొండ కేజీబీవీ విద్యాలయంలోకి కోతులు ప్రవేశించి విద్యార్థినులపై దాడి చేస్తున్నాయని, సోలార్ పెన్సింగ్ చేయించాలని, పాఠశాల గ్రౌండ్‌లో వర్షాకాలం నీళ్లు నిలబడి దోమలు వృద్ధి చెందుతున్నాయని, తమ సమస్యలు పరిష్కరించాలని కేజీబీవీ ప్రత్యేకాధికారి కవిత తన సిబ్బందితో వచ్చి ఎమ్మెల్యేను కోరారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, ఎంపీడీవో రేవతి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటరెడ్డి, గానుగపాడు సహకార సంఘం అధ్యక్షుడు చందర్‌రావు, ఎంఈవో సత్యనారాయణ, శ్రీనివాసరావు, నర్సింహారావు, సాయికృష్ణ, హరికృష్ణ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## కరాటే టోర్నమెంట్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం స్పోర్ట్స్, జనవరి 18 – ప్రభాతవార్త:**
కొత్తగూడెంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ నెల 28వ తేదీన జరిగే 2024 కరాటే ఛాంపియన్‌షిప్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా, మాజీ కౌన్సిలర్ బత్తుల సురేష్, కరాటే ప్రెసిడెంట్ వాసు, రాజు, కరాటే కోచ్ మ్యూజిక్ సురేష్, నిర్వాహకుడు ఇంద్రాల శ్రీధర్‌లు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కరాటే క్రీడాకారులను కొత్తగూడెం వేదికగా ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సమన్వయంతో పనిచేయాలి

**-మణుగూరు ప్రజాభవన్‌లో ఐటీడీఏ, పీఆర్ ఇంజనీర్లతో ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18 :**



పినపాక నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో ముందుడాలని, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాపు కార్యాలయం ప్రజాభవన్‌లో ఐటీడీఏ, పీఆర్ ఇంజనీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో జరుగుతున్న, పెండింగ్ పనుల వివరాలు తెలుసుకున్నారు. కొత్తగా పనులకు ప్రతి పాదనలు తయారు చేయాలని, పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ, పీఆర్ ఆంజనీర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



జిల్లాలోని పిసా మొబలైజర్స్‌కి పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం కోరిన వెంటనే విడుదల చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 454 పిసా గ్రామపంచాయతీలలో నియమితులైన పిసా గ్రామసభల కొరకు, పిసా మొబలైజర్స్‌గా పనిచేయుటకు అభ్యర్థులు 21 మండలాల నుండి ఎంపిక కాబడి పనిచేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పిసా మొబలైజర్స్‌గా పనిచేయు గౌరవ వేతనం గత సంవత్సరం మార్చి 2021 వరకు పొంది ఉన్నారని అన్నారు. వారికి ఇచ్చే గౌరవ వేతనం సకాలంలో అందడం లేదని, ప్రభుత్వం నుండి చాలా బకాయిలు పెండింగ్‌లో ఉన్నవని, తన దృష్టికి తీసుకుని రాగా వెంటనే ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, ప్రభుత్వం స్పందించి బకాయి పడ్డ వేతనం 01.04.2021 నుండి 31.03.2024 వరకు మొబలైజర్‌కు 36 నెలల గౌరవ వేతనం ప్రభుత్వం విడుదల చేసినందుకు మొబలైజర్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## జాతీయ స్థాయి ఒలంపియడ్‌కు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**-ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. శ్రీనివాస్**



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18**
ఈ నెల 28, వచ్చేనెల 3,4 తేదీల్లో సీఆర్ రావు ఏఐఎంఎస్సీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించన్ను స్టాటస్టిక్స్ ఒలంపియడ్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ జాతీయస్థాయి ఒలంపియడ్ కోసం విద్యార్థులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. శ్రీనివాస్ గురువారం ఒక తెలిపారు. మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆన్‌లైన్ ఒలంపియడ్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ కోరకు అవసరమైన సమాచారం కోరకు మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సంప్రదించాలన్నారు. ముఖ్యంగా జూనియర్ లెవల్ 8,9,10 విద్యార్థుల కోసం, సీనియర్ లెవల్ 11,12, డిగ్రీ విద్యార్థుల కోసం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ స్టాటస్టిక్స్ ఒలంపియడ్‌ల్లో భాగస్వాములు కావాలని అన్నారు. ఇందులో మొదటి బహుమతి రూ. 25వేలు, రెండవ బహుమతి 20 వేలు, మూడోవ బహుమతి రూ.15 వేలు, నాల్గొవ బహుమతి రూ.10వేలు, ఐదోవ బహుమతి రూ. 5వేలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. మణుగూరు పరిసర ప్రాంత విద్యార్థులతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని స్టాటస్టిక్స్ ఒలంపియడ్ ఎగ్జామ్‌లో భాగస్వాములు కావాలని అన్నారు. ఆన్‌లైన్ లింక్ ద్వారా ఈ నెల 22 నుంచి 25 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పూర్తి వివరాలకు మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డ్ ప్రదానం చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు, అఖిలభారత ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు చింతనిప్పు కృష్ణచైతన్య**

**ఖమ్మం,జనవరి 18, ప్రభాతవార్త :**



స్వర్గీయ నందమూరి తారకరామారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డ్ ను ప్రదానం చేయాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు, అఖిలభారత ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు చింతనిప్పు కృష్ణచైతన్య డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని ఇల్లందు రోడ్డు లో ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ లో ఎన్టీఆర్ 28 వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం కు కృష్ణచైతన్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడారు. సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్ళు అని నమ్మిన స్వర్గీయ ఎన్టీఆర్ ఆదర్శ ప్రాయుడని అన్నారు.బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతిగా నిలిచి... అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు.

## తాత్కాలిక పార్ట్‌టైం అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**మణుగూరు టీటీడబ్ల్యూఆర్‌డీసీ(బాయ్స్) ప్రిన్సిపాల్ స్వప్నకుమారి**



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18 :**
మణుగూరు టీటీడబ్ల్యూఆర్‌డీసీ(బాయ్స్) నందు తాత్కాలిక పార్ట్‌టైం అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారి గురువారం ప్రకటనలో తెలిపారు. రసాయనశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ పోస్టులు ఖాలీగా ఉన్నాయని, ఈనెల 19,20 తేదీల్లో ఆసక్తిగల అభ్యర్థులు కళాశాలకు నేరుగా వచ్చి తమ ధృవపత్రాలను అందజేయాలని ఆమె అన్నారు. విద్యార్థలతకు సంబంధిత విభాగంలో పీజీలో 55శాతం ఉతీర్ణత కలి, ఎస్ఈటీ, ఎన్ఈటీ, పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇందు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డెమో క్లాసుకు ఈనెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు హాజరుకావాలని అన్నారు.మరిన్ని వివరాల కోసం దరఖాస్తు ధృవీకరణ పత్రాలు జిరాక్స్, ఫోటోలు తీసుకోని టీటీడబ్ల్యూఆర్‌డీసీ(బాయ్స్) మణుగూరు నందు సంప్రదించాలని ఆమె ఆమె తెలిపారు.

# తెలుగుజాతికి వెన్నుదన్నుగా నిలిచిన ఎన్‌టిఆర్

- కేతినేని హరీష్‌చంద్ర ఆధ్వర్యంలో భారీ అన్నదానం

- హాజరైన మాజీమంత్రి రేణుకాచౌదరి



ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 18: తెలుగుజాతికి వెన్నుదన్నుగా నిలిచిన ఎన్‌టిఆర్ ఆదర్శప్రాయుడని బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచిన మహోన్నత వ్యక్తని కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి కొనియాడారు. తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి కేతినేని హరిష్‌చంద్ర ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ 28వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద హరీష్‌చంద్ర సుమారు 10వేల మందికి ఉచితంగా ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ఆమె ప్రారంభించారు. ఖమ్మం జిల్లా నలుమూలలనుండి పెద్దఎత్తున నగరానికి చేరుకున్న అభిమానులు తెదేపా కార్యాలయంనుండి భారీ ర్యాలీతో పాల్గొన్న రేణుకాచౌదరి ఎన్‌టిఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. రాజకీయ ఒనమాలు నేర్పిన ఎన్‌టిఆర్ తెలుగువారు గౌరవంగా బతుకున్నారంటే ఆయన పుణ్యమేనని ఆమె కొనియాడారు. ప్రజలే దేవుళ్ల సమాజమే దేవాలయం అని నమ్మిన సిద్ధాంతానికి అనుగుణంగా తెలుగు జాతి బతికివున్నంతవరకు ఎన్‌టిఆర్ ప్రతిఒక్కరి గుండెల్లో ఉంటారని పేర్కొన్నారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో వేరు వేరుగా నిర్వహించిన వర్ధంతి కార్యక్రమాల్లో రాజకీయాలకతీతంగా పాల్గొని ఎన్‌టిఆర్‌ను స్మరించుకున్నారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్, తెదేపా నాయకులు ఎన్‌టిఆర్ వర్ధంతిలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు మానుకొండ రాధకిశోర్, పారుపల్లి సురేష్, కూతురు కృష్ణమూర్తి, సాదు రమేష్‌రెడ్డి, వాసిరెడ్డి భాస్కర్‌రావు, కన్నేటి పృథ్వి, భైరు అప్పారావు, కూచిపుడి జై, నాగండ్ల లక్ష్మణరావు, మందపల్లి రజని, చింతనిప్పు నాగేశ్వరరావు, చావా నారాయణరావు, పోట్ల వీరేందర్, సరిపుడి సతీష్, బాబుపావని పాల్గొన్నారు.




## వెంకటేశ్వర్లు మృతిపై ప్రభుత్వ డ్రైవర్ల సంఘం సంతాపం



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం కలెక్టరేట్‌లోని సివిల్ సప్లై శాఖలో ప్రభుత్వ డ్రైవర్‌గా పనిచేస్తున్న పాపినేని వెంకటేశ్వర్లు గురువారం తెల్లవారు జామున ఎన్ఎస్‌పిలో గల తన ఇంటిలో ఆకస్మికంగా మరణించారు. ఆయన మృతి పట్ల ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.హకీమ్, జిల్లా కార్యదర్శి టి.వంతులు తీవ్ర సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వెంకటేశ్వర్లకు భార్య, ఇద్దరు కుమార్తెలు కలరు. వెంకటేశ్వర్లు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు పేర్కొన్నారు. పాపినేని వెంకటేశ్వర్లు అంత్యక్రియలు బల్లేపల్లిలోని వైకుంఠ ధామంలో సాయంత్రం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి సంఘ సభ్యులు తరలిరావాలని పిలుపునిచ్చారు. వెంకటేశ్వర్లు మృతి పట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించిన వారిలో సంఘం వ్యవస్థాపకులు హరినాథరెడ్డి, రాష్ట్ర మాజీ కార్యదర్శి ఖాజమియ, ముఖ్య సలహాదారులు ఎం.బాబురావు, సలహాదారులు జి.రాములు, జిల్లా ఉపాధ్యక్షులు వీరారెడ్డి, కొత్తగూడెం కన్వీనర్ వనమా శ్రీనివాస్, భద్రాచలం కో కన్వీనర్ రాఘవులు, నాయకులు ఎస్‌డి.యాకూబ్, ఎండి.రఫీ, ఎండి.హసన్, ఎస్‌కె.అఫ్జల్ పాషా, ఎస్‌కె.జానీ మియా, మాజీ డ్రైవర్ రమేష్, మాజీ కలెక్టర్ డ్రైవర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత కుటుంబానికి రేణుక పరామర్శ



ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 18: ఖమ్మం నగరానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు శెట్టి రంగారావు కుటుంబాన్ని కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి గురువారం సాయంత్రం వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. దివంగత శెట్టి సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆమె మృతికి గల కారణాలను కుటుంబసభ్యులనుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీటాక్స్ స్కూల్ యజమాని శెట్టి భాస్కర్ నాయకులు పగడాల మంజుల, మానుకొండ రాధాకిశోర్, ధరావత్తు రామ్మూర్తి, వడ్డెబోయిన నరసింహారావు, కట్ల రంగారావు, దీపక్‌చౌదరి, రామకృష్ణ, ముస్తాఫా, వేణు, రాజా పాల్గొన్నారు.

## బిల్ కలెక్టర్‌లు తమ టార్గెట్‌లను పూర్తి చేయాలి



-మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆదర్శ్ సురభి బిల్ కలెక్టర్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ .. ప్రతిబిల్ కలెక్టర్ తప్పనిసరిగా రెడ్ నోటీస్ ఇవ్వాలని చెప్పడం జరిగిందని, ప్రతి ఒక్క బిల్ కలెక్టర్ తమకి ఇచ్చినటువంటి టార్గెట్‌లో మళ్ళీ వచ్చే రివ్యూ మీటింగ్ కెల్లా టెన్ పర్సెంట్ అయినా వసూలు చేయాలని చెప్పడం జరిగిందని, బిల్ కలెక్టర్స్ అందరూ ఫీల్డ్ మీద కెళ్ళి ఒక్కొక్క బిల్ కలెక్టర్ రోజుకి కనీసం 20 అండర్వెస్సెస్మెంట్ తీసుకురావాలని అన్నారు. అంతే నీటి పన్ను కూడా తప్పనిసరిగా వసూలు చేయాలని అన్నారు. బిల్ కలెక్టర్స్ తప్పనిసరిగా ఫీల్డ్ మీద కెళ్ళి పనిచేయాలని ఆదేశించడం జరిగిందని, ఎవరైనా బిల్ కలెక్టర్ తమకి ఇచ్చినటువంటి టార్గెట్‌ని కానీ ఇచ్చినటువంటి వర్క్ గాని చెయ్యని యెడల వారిపై చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్‌కు నివాళులు అర్పించిన మేయర్ నీరజ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: గురువారం నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌పై ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, నందమూరి తారక రామారావు అభిమానులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ .. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడడానికి పెత్తందారా విధానానికి వ్యతిరేకంగా భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పేదల పక్షాన నిలబడి పోరాటం చేసి అనగారిన వర్గాలు దళిత బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చి తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నదులు వ్యాప్తి చేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు.

## అధ్యాపకుల పోస్టుల భర్తీకై దరఖాస్తుల ఆహ్వానం

-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్



భద్రాచలం, ప్రభాతవార్త : తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల బాలుర మిట్టెగూడెం, మణు గూరు నందు తాత్కాలిక పార్ట్ టైం అధ్యాపకుల పోస్టుల భర్తీకి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. రసాయన శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ నెల 19,20 తేదీలలో ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలలో నేరుగా తమ యొక్క ధృవపత్రాలను సమర్పించాలని ఆయన సూచించారు. విద్యార్హత సంబంధిత విభాగంలో పీజీలో 55 శాతం ఉత్తీర్ణత కలిగి, ఎస్‌ఈటీ, ఎన్‌ఈటీ, పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అప్లై చేసుకున్న అభ్యర్థులు డెమో క్లాసుకు ఈ నెల 23వ తేదీన ఉదయం 10 గంటలకు హాజరుకావాలని ఆయన తెలిపారు. ధరఖాస్తు ధృవీకరణ పత్రాలు, జిరాక్స్, ఫోటోలు తీసుకుని రావాలని, ఇంకా ఏమైనా వివరాల కొరకు టీటీడబ్ల్యూఆర్‌డీసీ (బాలుర) మణుగూరు, మిట్టగూడెం కళాశాలలో సంప్రదించాలని ఆయన కోరారు.

## అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని రధయాత్ర

-లక్ష్మీనగరం పురవీధుల్లో రథం ఊరేగింపు




దుమ్ముగూడెం, ప్రభాతవార్త : పవిత్ర సరయు నదీ తీరంలో కోశలదేశం అయోధ్యనగరం పట్టణం నందు ఈ నెల 22న జరిగే శ్రీరాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని ఏకల్ శ్రీహరి సత్సాంగ సమితి సంస్కార శిక్షణ ధార్మిక జాగృతి పరిషత్ వారి ఆధ్వర్యంలో అయోధ్య నుండి శ్రీరాముని ధర్మరథం గురువారం లక్ష్మీనగరం గ్రామంలోకి చేరుకుంది. లక్ష్మీనగరంలో ఉన్న శ్రీదాసాంజనేయస్వామి వారి దేవాలయం నందు రథంలో ఉన్న శ్రీకోదండరాముని ఉత్సవ విగ్రహాలకు ఆలయ వేదపండితులు ఆరుట్ల రాజగోపాలాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాసాంజనేయస్వామి వారి ఆలయం నుండి లక్ష్మీనగరం గ్రామపురవీధుల్లో ఈ రథంను ఊరేగింపుగా తీసుకుని వెళ్ళారు. అనేకమంది భక్తులు రథంలో ఉన్న కోదండరాముడికి హారతులను, పూజలను నిర్వహించారు. కోదండ రాముడిని దర్శించుకున్నారు. గ్రామం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. జై శ్రీరాం జైజైశ్రీరామ్ అనే నినాదాలతో జయ జయ ధ్వనులతో గ్రామం కోలాహలంగా మారింది.

**-100 జెండాలు అందించిన భక్తుడు**

అయోధ్యలోని శ్రీరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా లక్ష్మీనగరం గ్రామానికి చెందిన నటరాజ సూపర్ మార్కెట్ యజమాని వాకచర్ల గౌరీశంకర్, సుధారాణి దంపతులు లక్ష్మీనగరం గ్రామంలో ఇంటింటా జెండాలు ఎగురవేయడానికి వంద శ్రీరాముని జెండాలు అందజేశారు. ఈ సందర్భంగా దాసాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి భక్తులకు అందించారు. హనుమాన్ చాలీసా పారాయణం, శ్రీరామరక్షా స్తోత్రం, భజన, నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు శిరపు వీరరాఘవరెడ్డి, టీటీడీ హెచ్‌డీపీపీ ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్‌కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: గురువారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్‌లో నందమూరి తారక రామారావు విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారితో పాటు నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, నాయకులు మిక్కిలినేని నరేందర్, కిలారి అనిల్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.




# ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు

అశ్వాపురం,జనవరి18,(ప్రభాతవార్త).

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను గురువారం మండల టిడిపి అధ్యక్షులు తుక్కూరి ప్రకాష్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో వున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీని



ఏర్పాటుచేసి ఆరు మాసాలకే అధికారం చేపట్టిన ఘనత, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలలకు చాటిన మహనీయుడని కొనియాడారు. బడుగు బలహీనవర్గాల ప్రజలు రాజ్యాధికారం చేపట్టేందుకు కృషిచేసిన తెలుగు ప్రజల ఆరాధ్యదైవంగా పేర్కొన్నారు. అనంతరం తుక్కూరి ఫంక్షన్ హాల్ ముందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత అశ్వాపురం ఎంపీటీసీ తుక్కూరి గంగాభవాని ముత్తినేని వాసు రాయల భాస్కర్‌రావు తుక్కూరి వీరన్న వెంకట రామశర్మ గద్దె శ్రీను మురళి భాస్కర్ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## తాత్కాలిక అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

అశ్వాపురం,జనవరి18,(ప్రభాతవార్త).



మండలపరిధిలోని మిట్టగూడెం లోవున్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర డిగ్రీ కళాశాలలో ఖాళీగావున్న రసాయనశాస్త్రం కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులను తాత్కాలిక పద్దతిపై నియమించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్స్‌పాల్ స్వప్నకుమారి గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 19,20తేదీలలో విద్యార్హతలకు సంబంధించిన ధృవపత్రాలు కళాశాలలో అందజేయాలని, పిజిలో 55శాతం ఉత్తీర్ణత కలిగి సెట్ నెట్ పీహెచ్‌డి వున్నవారికి ప్రాముఖ్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తుచేసిన అభ్యర్థులు ఈ నెల 23న ఉదయం 10గంటలకు డెమో క్లాసుకు హాజరు కావాలని తెలిపారు.

## పీసీసీ ప్రధానకార్యదర్శి అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ దక్కకపోవడం బాధాకరం

అశ్వాపురం,జనవరి18,(ప్రభాతవార్త).



కాంగ్రెస్ పార్టీ విధేయుడైన అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ స్థానం దక్కకపోవడం బాధాకరమని పార్టీ మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ విచారం వ్యక్తం చేశారు. మొదటినుండి కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగావుంటూ అసెంబ్లీ టికెట్ దక్కకపోయినా అభ్యర్థుల గెలుపుకు అహర్నిశలు కృషిచేసిన అద్దంకి దయాకర్‌ను చివరి నిమిషంలో ఎమ్మెల్సీ స్థానం నుండి తప్పించడం కోమటిరెడ్డి బ్రదర్స్ చేతివాటమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిష్టానం పునరాలోచన చేసి అద్దంకికి మెరుగైన నామినేటెడ్ పదవి కట్టబెట్టాలని డిమాండ్ చేశారు.

## ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించిన గోసపాటి

అశ్వాపురం,జనవరి18,(ప్రభాతవార్త).



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా గురువారం మండల టిడిపి అధ్యక్షులు తుక్కూరి ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ గోసపాటి పిచ్చేశ్వరరావు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేశారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18:

మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు నందు గురువారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్( ఐలు) నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు ఆవిష్కరించి న్యాయవాదులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ అక్షింతలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18 :



మణుగూరు మండల కేంద్రంలో గురువారం అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, మణుగూరు, ఏడూళ్ల బయ్యారం, అశ్వాపురం సీఐలు ఏ. రమాకాంత్, శివప్రసాద్, ఎస్సైలతో పాటు మణుగూరు మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావులకు అయోధ్య రాముని అక్షింతలను శ్రీరామదండు అందజేశారు. మండలంతో పాటు మున్సిపాలిటీలో పలువురికి రామ దండు భక్తులు ప్రతి ఇంటికి వెళ్లి శ్రీరాముని అక్షింతలు అందజేశారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18 :



మణుగూరు మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్ల పంపిణీ, రక్తదానం, అన్నదాన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ తెలుగుజాతి గొప్పదనాన్ని చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి సర్గీయ నందమూరి తారకరామారావు అన్నారు. నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని గొమ్మూరు కాలనీలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేదల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదినేని వెంకటేశ్వరరావు, నిమ్మల నరసింహారావు, కందుల రాము, నిమ్మల హరీష్, కందుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు ఘననివాళి

### -అన్నదాన కార్యక్రమాలను నిర్వహించిన అభిమానులు, టీడీపీ శ్రేణులు

సారపాక, (ప్రభాతవార్త):



సారపాక సెంటర్‌లో ఘనంగా నందమూరి తారక రామారావుకి నివాళులు అర్పించి నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపహాడ్ లక్ష్మీపురం, టేకుల చెరువు, ఇరవెండి గ్రామాలలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి సారపాక సెంటర్‌లో హరిప్రసాద్ ఇంటి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, చలనచిత్ర సీమలో అగ్ర నటుడిగా వెలుగొంది ఎంతో కీర్తి ప్రతిష్టలు పొంది తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని విశ్వయాప్తం చేసి, పార్టీ పెట్టిన 9 నెలలో అధికారంలోకి వచ్చి, రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, తెలుగుదేశం పార్టీ బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వర్ రావు, తెలంగాణ టీఎన్‌టీయుసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య, తెలుగుదేశం పార్టీ మహబూబాద్ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు కంచేటి వెంకటేశ్వర్ రావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నెదారి రమేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు నెట్టెం భాస్కరరావు, ఐటీసీ టిఎన్‌టియుసి నాయకులు కర్రి రాజేంద్రప్రసాద్, పిల్లి శ్రీను, తెలుగుదేశం పార్టీ మండల, ఐటీసీ టీఎన్‌టీయుసీ నాయకులు ఎంతోమంది పాల్గొన్నారు.

## అక్రమ డిప్యూటేషన్‌లను రద్దు చేయాలి

### -ఏఎస్పీ, ఏవీఎస్‌పీ డిమాండ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం ఐటిడిఎ పరిధిలోని విద్యాశాఖలో నెలకొని ఉన్న అక్రమ డిప్యూటేషన్‌లను రద్దు చేయాలని, ఏఎస్పీ, ఏవీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సొందె మల్లుదొర అధికారులను డిమాండ్ చేశారు. భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో వివిధ నియోజకవర్గాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అక్రమ డిప్యూటేషన్‌లు ఇచ్చి అధికారులు వారికి సహకరించారని, అట్టి డిప్యూటేషన్‌లు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారని, ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌ల వల్ల ఏజెన్సీలోని విద్యార్థులకు విద్య సరిగ్గా అందడం లేదని ఆయన అన్నారు. వెంటనే డిప్యూటేషన్‌లు రద్దు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యుడు రేసు ఆదినారాయణమూర్తి, సోడి సాయిచంద్, తదితరులు పాల్గొన్నారు.




# సాధారణ వ్యక్తులకు రాజకీయం నేర్పిన మహనీయుడు ఎన్టీఆర్

## ముద్రగడ అధ్వర్యంలో ఘనంగ ఎన్టీఆర్ 28వ వర్ధంతి

*ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త18:*

పార్టీ స్థాపించిన ఎనిమిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన చరిత్ర సృష్టించిన మహనీయుడు,మహనాయకుడు ఎన్టీఆర్ అని అయన పార్టీస్థాపించి ప్రతి ఒక్కరికి రాజకీయం అంటే ఏమిటో తెలిపిన మహనేత అని ఇల్లందు





నియోజకవర్గ కోర్డినేటర్ ముద్రగడ వంశీ అన్నారు.గురువారంఅయన 28వ వర్ధంతి సందర్భంగ బుగ్గవాగు బ్రిడ్జి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిలరించారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,సాధరణ వ్యక్తులకు రాజకీయం అంటే ఏమిటో నేర్పటంతోపాటు అధికారంలోకి వచ్చకా అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు.ఒక్క రూపాయిజీతం తీసుకోని రూపాయికి కిలో బియ్యం పథకంతో పాటు ఇండ్లు లేనే పేదవారికి ఇళ్ళు కట్టించిన మహనేత అన్నారు. అనంతరం పేదలకు అన్నదానంకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చాందవత్ రమేష్‌బాబు,శ్యామ్ తీ ఎా రి , ఎా ౧ ౦ా జు , కా ౦ ౧ నర్సన్న,రత్నాకర్,రవి,జగన్నాథందేవరకొండ నవీన్,శ్రీవేధ్,శ్యామ్,జానీ,ప్రణయ్,రమేస్.నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పోలీసు కమీషనర్‌ను కలిసిన ఇల్లందు సింగరేణి జీఎం



*ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త18:*

ఇటీవల ఖమ్మం పోలీసు కమీషనర్ బాధ్యతలు చేపట్టిన సునీల్‌దత్తను ఇల్లందు సింగరేణి ఏరియా జీఎం జాన్ ఆనందర్ గరువారం ఎస్పీకార్యాలయంలో మర్యాదపూర్వకంగ కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువ కల్పి సన్మానించారు.ఈ సందర్భంగ అయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు.ఇల్లందు సింగరేణి ఏరియా పరిథి ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో సైతం కొంత భాగం విస్తరించి ఉందని దీని పరిరక్షణలో భాగంగంపోలీసుల సహకారం సైతం అవసరం ఉందని ఈ సందర్భంగ అయనకు విన్నవించారు.అయనను కలిసిన వారిలో అధికారులు అంజిరెడ్డి,కమ్యూనికేషన్‌కోర్డినేటర్ కిషోర్,సెక్యూర్టి గార్డు రత్నకుమార్ తదితరులు ఉన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో లాప్టాప్ వితరణ




*వైరా,జనవరి18,ప్రభాతవార్త:*

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో బిటెక్ చదువుతున్న వైరాకు చెందిన కుసుమ సాయికృష్ణకు ఉన్నత చదువు నిమిత్తం 6వ వారునడ కౌన్సిలర్ లయన్ లగడపాటి లక్ష్మీరాజ్యం, ప్రభాకర్‌రావు ఆర్థిక సహాయంతో లాప్టాప్ అందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులకు లాప్టాప్‌లే కాకుండా చదువు నిమిత్తం ఆర్థిక సహాయం లయన్స్ విద్యాట్రస్ట్ ద్వారా అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, డాక్టర్ రవిచంద్ర, వుయ్యూరు రామకృష్ణ, కె.గోపి పాల్గొన్నారు.

## నాసిరకం నిర్మాణంతో కుప్పకూలిన బ్రిడ్జి స్లాబ్



*వైరా,జనవరి18,ప్రభాతవార్త:*

వైరా మండలం సోమవరం గ్రామ సమీపంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవే బ్రిడిఁజ నాసిరక నిర్మాణంతో బ్రిడ్జి స్లాబ్ కూలిపోయింది. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం పనులను హెచ్‌డి ఇన్‌ఫ్రా ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ నిర్వాహకులు బ్రిడ్జి స్లాబ్‌ను వేస్తుండగా కుప్పకూలిపోవడంతో దాని మీద ఉన్న కూలీలు ప్రాణాలు రక్షించుకునేందుకు బ్రిడ్జి పై నుంచి క్రిందికి దూకేశారు. దీంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో పెద్ద పెనుప్రమాదం తప్పింది. నాసిరకం ఇనుప రాడ్లు, నాసరికం పనులు నిర్మాణం చేయడం వల్లే ఈ బ్రిడ్జి కూలిందని స్థానికులు ఆరోపించారు. ఖమ్మం నుంచి దేవరపల్లి వెళ్లే గ్రీన్‌ఫీల్డ్ హైవే రహదారికి 33 కిలోమీటర్ల వరకు రూ.772కోట్లు నిధులు కేటాయించారు. ఈ పనులను గత ఏడాది నుంచి పనులు ప్రారంభించారు. ముందుగా పలు ప్రాంతాల్లో బ్రిడ్జిలను నిర్మాణం చేపడుతూ రహదారి పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గ్రీన్‌ఫీల్డ్ వర్క్ పనుల్లో అధికారుల పర్యవేక్షణ కరువైందని నాసరికంతో పనులు చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. నిర్మాణంలోనే ఇలా జరిగితే పూర్తయ్యేసరికి ఎన్ని ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు ఆరోపించారు. ప్రమాద సంఘటన స్థలాన్ని నేషనల్ హైవే అధికారులు, పోలీసులు పరిశీలించారు.

## ఐదు కిలోల గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు



*ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త18:*

చింతురూ నుంచి హైద్రాబాద్ బిబినగర్‌కు ద్విచక్ర వాహనంపై అక్రమంగ ఐదు కిలోల గంజాయిని తరలిస్తుండ ఖమ్మం,ఇల్లందు,ఎక్సైజ్ పోలీసులు,ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగ దాడులు నిర్వహించి పట్టుకున్నరు.పక్కా సమాచారం మేరకు కరెంటాఫీసు వద్ద కాపుకాసీ వాహనాలనుతనిఖీ చేస్తుండగ రెండు ద్విచక్రవానాల్లో రూ.లక్ష విలువ చేసే సూమారు,5.5 కిలోల గంజాయిన పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్,ఇల్లందు సీఐ రాంప్రసాద్‌లు తెలిపారు.వీరి వద్ద నుంచి గంజాయితో పాటు ద్విచక్రవానాలు,రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ తనిఖీల్లోముబాషీర్, రమాదేవి, సమిల్లఖాన్,గోవర్ధన్, రవిబాబు,హరీష్,వెంకట్,హన్మంత్,విజయ్,తులిశ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్‌కు బీఆర్‌ఎస్ నేత గౌసుద్దీన్ కుర్చీలు వితరణ



*కారేపల్లి,జనవరి 18, ప్రభాతవార్త :*

కారేపల్లి ప్రెస్ క్లబ్‌కి 20కుర్చీలు టీఆర్‌ఎస్ మైనార్టీ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్ గురువారం ప్రెస్‌క్లబ్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం శ్రీనివాసరావు, కొండపల్లి వెంకటేశ్వర్లు, గూడెల్లి శ్రీను, కొత్తూరు శ్రీను, పాలిక శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, కృష్ణ, పగడాల నాగేశ్వరరావు, చిన్న ప్రవీణ్, కందుల ప్రసాద్, నరేష్, తేల శ్రీనివాసరావు, బానోత్ బాలు, రామునాయక్, వెంకటాచారి, సద్దాం హుస్సెన్, మున్వర్ పాషా, ఫిరోజ్ ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెఎఫ్ వైరా డివిజన్ అధ్యక్షుడిగా ఆదూరి ప్రభాకర్

*వైరా,జనవరి18,ప్రభాతవార్త:*

మాదిగ జర్నలిస్టు ఫోరం ఎంజెఎఫ్ డివిజన్ అధ్యక్షుడిగా ఆదూరి ప్రభాకర్ ఎన్నికయ్యారు. గురువారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల శబరి రెస్టారెంట్ నందు జరిగిన మాదిగ జర్నలిస్టుల ఫోరం సమావేశంలో వైరా డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎక్కిరాల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా గద్వాల రవీందర్, కోశాధికారిగా వెలుగు కృష్ణ ఎన్నికయ్యారు. మండల కన్వీనర్లుగా విసన్నపల్లి కృష్ణ, మోదుగు వినోద్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన డివిజన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి సంఘంలోని పాత్రికేయులకు నెలకొన్న సమస్యల పట్ల కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వైరా నియోజకవర్గ మండల అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ జాతీయ సలహాదారులు గుంజులూరి దేవేందర్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, ఎన్‌డి.కర్ణ పాల్గొన్నారు.



# దమ్మపేటలో ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి



**దమ్మపేట, జనవరి 18 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని దమ్మపేటలో గురువారం తదేపా ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో స్థానికంగా గల ఎన్‌టిఆర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి



వలీపాషా, సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, నాయుడు వీరాస్వామి, నాయుడు బాబూరావు, సుబ్బారావు, అల్లాడి అప్పారావు, భోగి సత్యం, బంధం శ్రీనివాసరావు, కణితి లక్ష్మణరావు, భద్రం, కిషోర్, రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే జారె:

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మండలంలోని నాయుడుపేట సెంటర్‌లో గల ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద జారె మాట్లాడుతూ తెలుగుజాతి ఔన్నత్యం కోసం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం ఎన్‌టిఆర్ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. తెలుగుజాతి గొప్పదనాన్ని దేశ దేశాలకు చాటారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు ఎన్‌టిఆర్:

టిడిపి వ్యవస్థాపకులు, మాజీ సిఎం ఎన్‌టిఆర్ చిరస్మరనీయుడని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. నాయుడుపేట సెంటర్‌లో గల ఎన్‌టిఆర్ విగ్రహానికి మెచ్చా



పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్‌కు మరణం లేదని ప్రజల హృదయాల్లో చిరకాలం ఆయన సజీవంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్ కు నివాళులు



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 18, ప్రభాతవార్త**

ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28 వ వర్ధంతిని గురువారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పానుగంటి రామారావు ఆద్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేపి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాపలువురు మాట్లాడుతూ తెలుగుజాతి మరువలేని వ్యక్తి అని, పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దుచేసి దొరల అహంకారాన్ని అణగదొక్కిన నాయకుడని, పేదవాని ఆకలి తీర్చేందుకు కిలో రూపాయి బియ్యం ప్రవేశపెట్టిన ఘనత ఎన్.టి.ఆర్ దే నని, రాజకీయంగానే కాక, సినీ రంగంలో కూడా తనకు సాటి ఎవరూలేరని నిరూపించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బన్నె శ్రీను, బొద్దిపువ్వు అంజి తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జారే

**అన్నపురెడ్డిపల్లి, జనవరి 18, ప్రభాతవార్త**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామానికి చెందిన మహంకాళి చిన్న వెంకటి కుటుంబాన్ని స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. జారే వెంట స్థానిక నాయకులు మరకాల లక్ష్మారెడ్డి,

చెరుకూరి రవి, తదితరులు ఉన్నారు.



## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**దమ్మపేట ఏజెన్సీ,జనవరి 18, ప్రభాతవార్త:**

తెలంగాణ సాంఘీక, గిరిజన, గిరిజన సంక్షేమశాఖ పినరల్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ( టి.జి సెట్ 2024) ఇంగ్లీష్ మీడియం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గరుకుల పాఠశాల ప్రిన్సిపల్ డి. జానునాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రవేశాలకు పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీ 11. గంటల నుండి మధ్యాహ్నం 1.గంట వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా రూ. 100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని గురుకులాల్లో మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించబడుతాయని తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు స ద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు. అలాగే తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థల వ్యాప్తంగా 2024- 2025 విద్యా సంవత్సరానికి నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ ఎంపిసి మరియు బైపిసి ప్రవేశాలకు కొరకు మార్చి 2024 పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న తెలంగాణ రాష్ట్ర గిరిజన బాల బాలికల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించబడుతాయని తెలిపారు. ఈ బోధన ఆంగ్ల మాద్యమంలో ఉంటుందని తెలిపారు. ఈ ప్రవేశాలలో ప్రతిభ కనబరిచిన వారికి ఇంటర్‌తో పాటు ఐ.ఐ.టి -ఏఇఇ, ఎన్ఇఇటి (నీట్)లలో ఉచిత శిక్షణ సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు.






## మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్‌కు నివాళులు



**అశ్వారావుపేట రూరల్, జనవరి 18 ప్రభాతవార్త**

విశ్వవ్యాప్త చలనచిత్ర కధానాయకుడు, తదేపా వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్థంతిని పురస్కరించుకొని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్‌టిఆర్‌కు గురువారం నివాళులు అర్పించారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన తెలుగు జాతికి చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీను, పేరాయిగూడెం సర్పంచ్ నార్లపాటి సుమతి, వెంకటేశ్వరావు, రమాదేవి, ఉదయ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**అశ్వారావుపేట రూరల్, జనవరి 18 ప్రభాతవార్త:**

ఎదురెదురుగా వాహనాలు అదుపుతప్పి ఢీ కొన్న సంఘటనలో ఒకరు మరణించిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని తిమ్మాపురం వద్ద రెండు ద్విచక్రవాహనాలు అదుపుతప్పి ఢీ కొన్నాయి. దీంతో ఆసుపాక గ్రామానికి చెందిన సత్తిబాబు అక్కడికక్కడే మరణించగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాల పాలైన వ్యక్తిని స్థానికులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## ఓటరు అభ్యంతర దరఖాస్తుల స్వీకరణ

**దమ్మపేట ఏజెన్సీ,జనవరి 18, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ముసాయిద ఓటరు జాబితాను జనవరి 6వ తేదీన ప్రచురించామని, ఈనెల 22వ తేదీలోగా ఓటరు అభ్యంతరాల దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తహసీల్దార్ ఎండి. ముజాముద్దీన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటరు జాబితాలోని అభ్యంతరాలను ఈనెల 21, 22వ తేదీల్లో తహసీల్దార్ కార్యాలయంలో ప్ర త్యేక క్యాంపియన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆన్‌లైన్ ద్వారా కానీ, స్వయంగా కానీ దరఖాస్తులను అందించాలని కోరారు. ఈ అవకాశాన్ని అందరూ సధ్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జన హృదయంలో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్

## మరణం లేని మహా నాయకుడు ఎన్టీఆర్

**కారేపలి, జనవరి 18, ప్రభాతవార్త :**

తెలుగు ప్రజల జనహృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ మరణం లేని మహా నాయకుడని టీడీపీ నేత దూదిపాల భాస్కర్‌రావు, రేపాల సతీష్, రేపాల గుమ్మడి నర్సింహారావులు గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండలం కొత్త కమలాపురం గ్రామంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్రికెట్ పోటీలో కొత్త కమలాపురానికి చెందిన ఉదయ టీం మొదటి బహుమతి గెలుచుకోగా పాత కమలాపురం గ్రామానికి 2వ బహుమతి కొత్త కమలాపురం కాలనీకి చెందిన టీం 3వ బహుమతి గెలుచుకున్నాయి. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి చాగంటి రజిత ద్వితీయ బహుమతి, జాల త్రివేణి 3వ బహుమతి, వడ్డే నందిని 4వ బహుమతి జయమ్మ గెలుపొందారు. విజేతలకు బహుమతులు ఇవ్వడంతో పాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేయడంతో పాటు మహా అన్నదానం నిర్వహించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ..... ఎన్టీఆర్ సినీ పరిశ్రమలో రారాజుగా వెలుగోంది అలాగే రాజకీయాల్లోనూ ఎదురులేని మనిషిగా నిలబడిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన భౌతికంగా మనకు దూరమై 28ఏళ్ళు గడిచిన ఆయన్ని ఇలా సత్కరించుకోవడం ప్రతి తెలుగువాడు గర్వించదగ్గ విషయమన్నారు. భారతదేశంలోనే ఎవరికీ దక్కని గౌరవం ఆయన సొంతమని పిలింనగర్‌కు ఎన్టీఆర్ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. 1982లో పార్టీని స్థాపించి 9నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించారన్నారు. అలా పార్టీ పెట్టి నాలాంటి ఎంతో మందికి ఆదర్శంగా నిలబడిన వ్యక్తి నందమూరి తారక రామారావు, యావత్‌భారతదేశంలో తెలుగువారు ఉన్నతకాలం నందమూరి తారక రామారావు మరవడం అనేది చాలా కష్టమన్నారు. ఎల్లప్పుడూ ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి ఎన్టీఆర్ అని అదే విధంగా



ఆయన తీసుకొచ్చిన పథకాలే దేశం అంతటా ఈ రోజుకి ఉండటం ఆ పథకాలనే ఇప్పటికీ అమలు చేయడం అనేది గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఇలాగే ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా జరపాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డే రంగారావు, వడ్డే అనంతరామయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, గుత్తా గంగయ్య, వడ్డే కోటేశ్వరరావు, తాత సైదయ్య, ఉబ్బెన అశోక్, వడ్డే సంపత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, జిల్లా నాయకులు సురేందర్, మనియార్, కోటి, అప్పారావు, గుగులోత్ శ్రీనునాయక్, వేములూరి కొటచారి, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్

**కారేపల్లి,జనవరి 18, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతారని ఖమ్మం జిల్లా తెలుగుదేశం అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు గురువారం పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సింగరేణి గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ... తెలుగు జాతి ఆత్మ గౌరవమే నినాదంగా పార్టీని స్థాపించి పాలనాపరమైన నిర్ణయాలలో కొత్త పుంతలు తొక్కించిన వ్యక్తిగా ఎన్టీఆర్ రాజకీయాలలో తనదైన ముద్రవేశారన్నారు. నేటికి ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలే గ్రామస్థాయిలే అమలవుతున్నాయంటే వాటి ప్రభావం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. రంగం ఏదైనా తన ప్రత్యేకతను చాటి చెబుతూ ప్రజల అభిమానాన్ని చూరగొన్నరాజకీయ నాయకులలో ఎప్పటికీ మొదటి స్థానం ఎన్టీఆర్



దే అని అన్నారు. నేడు ఎన్టీఆర్ మరణించి 28సంవత్సరాలు పూర్తి అవుతున్నా నాటి నుండి నేటి వరకు వర్ధంతి కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయంటే ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ ఆయనపై ఉన్న అభిమానంతోనే సాధ్యమైందన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు నిస్వార్థంగా సేవే పరమావధిగా పనిచేయడంలో ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వచ్చిన వివిధ పార్టీలకు చెందిన నాయకులకుచ, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో తెలుగుదేశానికి పూర్వ వైభవం వస్తుందని, ఈ విషయంలో ఏ మాత్రం సందేహం లేదని ఆ దిశగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు. కాగా వర్ధంతి సంస్మరణ



సభలో కాంగ్రెస్ సీపీఎం నాయకులు పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గ్రామ శాఖ అధ్యక్షుడు దుగ్గినపూడి కొండలరావు, కార్యదర్శి మండల వాణిజ్య విభాగ అధ్యక్షుడు చిన్ని శ్రీనివాసరావు, జిల్లా యూత్ నాయకులు గంగరబోయిన శ్రీనివాసరావు, కాసాని లక్ష్మీనారాయణ, ఖలీలుల్లా ఖాన్, అచ్చయ్య, పాటు అబ్బయ్య, బందే అలి, రామకృష్ణ, చెరుకూరి రామారావు, రాంబాబు, రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, సీపీఎం మండల కార్యదర్శి కె నరేంద్ర, అభిమానులు డొంకెన్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

......................




## రోడ్డు ప్రమాదాల దృష్ట్యా రోడ్డు విస్తరణ



**కారేపల్లి, జనవరి 18,, ప్రభాతవార్త :**

నిత్యం రోడ్డు ప్రమాదాలు ఎక్కువ అవుతున్నందున రోడ్డు భవనాల శాఖ ఉన్నతాధికారుల సూచన మేరకు రోడ్లన్నీ విస్తరించేందుకు ఆర్ అండ్ బి శాఖ సమాయత్తమవుతుందని అందుతో భాగంగానే క్రాస్ రోడ్డులో రోడ్లు విస్తరణ చేసేందుకు కొలతలు చేపట్టి మార్కింగ్‌లు ఇచ్చినట్లు రోడ్లు భవనాల శాఖ జేఈ వరప్రసాద్ గురువారం పేర్కొన్నారు. సింగరేని మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డులో రోడ్లు విస్తరణ చేసేందుకు వీలుగా కొలతలు చేపట్టి మార్కింగ్‌లు పెట్టారు. ఈన ఎల 25వ తేదీలోపు మార్కింగ్ పెట్టిన వరకు ఎవరికి వారు స్వచ్ఛందంగా వారి నివాసాల ముందు ఏర్పాటు చేసుకున్న షెడ్లను తొలగించాలని జేఈ సూచించారు. ఎవరికి వారు స్వచ్ఛందంగా తొలగించినట్లయితే రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో అధికారుల సమక్షంలో తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఈ రోడ్డు వెడల్పు కొలతల కార్యక్రమంలో వర్క్ ఇన్స్‌పెక్టర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**కారేపల్లి,జనవరి 18, ప్రభాతవార్త :**

కారేపల్లి మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక శివాలయ ప్రాంగణంలో జరిగిన మండల విలేకరుల సమావేశంలో మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా భీమవరపు శ్రీనివాసరావు(వెలుగు), ప్రధాన కార్యదర్శిగా పగడాల నాగేశ్వరరావు(నమస్తేతెలంగాణ), కోశాధికారిగా పాలిక శ్రీనివాస్(సాక్షి), ఉపాధ్యక్షులుగా ఏపూరి లక్ష్మీనారాయణ(ఆంధ్రజ్యోతి), గౌరవాధ్యక్షుడిగా తేళ్ళ శ్రీనివాసరావు(ప్రజాజ్యోతి)లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మండల ప్రెస్‌క్లబ్ పాలకవర్గానికి తోటి జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ... ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరు, ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు, తదితర సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వరరావు, కొత్తూరు శ్రీను, దమ్మాలపాటి కృష్ణ, గుడిల్లి శ్రీను, ముక్క వెంకటేశ్వర్లు, బానోత్ బాలు, చిన్ని ప్రవీణ్, బాదావత్ రాము, కందుల ప్రసాద్, జంగా నరేష్‌లు పాల్గొన్నారు.

# తెలుగుజాతి కీర్తిని ప్రపంచానికి చాటిన మహానాయకుడు ఎన్‌టిఆర్

**కొణిజర్ల,జనవరి18,ప్రభాతవార్త:**

తెలుగుజాతి కీర్తిని ప్రపంచం నలుమూలల చాటిన ప్రముఖ సినీనటుడు, ప్రజలు మెచ్చిన మహానాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులుగా, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా దివంగత నందమూరి తారక రామారావు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర అని గురువారం ఆయన 28వ వర్ధంతి సందర్భంగా కొణిజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా సుధాకర్ ఎన్‌టిఆర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా తాతా సుధాకర్ వివిధ గ్రామాల టిడిపి నాయకులతో కలిసి మండల కేంద్రంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో అన్నదానం చేసి పులిహోర, స్వీట్లు, పండ్లు పంచి ఎన్‌టిర్ గొప్పతనాన్ని చాటారు. తాతా సుధాకర్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ప్రముఖ సినీ నటుడిగా సుపరిచితుడైనా, తెలుగు వాడి ఆత్మగౌరవం అనే నినాదంతో రాజకీయ ప్రవేశం చేసి 1982వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి సంవత్సర కాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రజాతీర్పు ద్వారా 1983 ఎనినకల్లో అధికారాన్ని చేపట్టి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి తెలుగుజాతి కీర్తిని, ప్రజాపరిపాలనా విధానాలను ప్రపంచానికి చాటారని, నేటికి దేశంలోనే జాతీయ పార్టీలే కాక వివిధ రాష్ట్రాల్లో అనేక ప్రాంతీయ పార్టీలు కూడా ఎన్‌టిఆర్ బాటలోనే ఆయన అవలంభించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఉన్నారని, ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసి చిరస్థాయిగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తాతా సుధాకర్‌రావు, షేక్ సైదులు, గోసు హనుమాన్, చిట్టిని శ్రీను, దామా శ్రీనివాసరావు, దుప్పటి వెంకన్న, గుండాల గోవిందరావు, బండారుపల్లి భాస్కర్‌రావు, ఎల్లాడి లక్ష్మణ్, రచ్చా సత్యం, పెద్దగోపతి సర్పంచ్ తడికమళ్ళ దానియేలు, దామా పుల్లయ్య, చింతల మురళి, చింతనిప్పు నర్సింహారావు, షేక్ జమాల్, దాస్, ఓర్సు ఆంజనేయులు, కోసూరు సత్యం, వాంకుడోతు సీతారాములు, వెంకన్న, నాగేశ్వరరావు, సవళ్ళ నర్సింహారావు, మద్దిని



వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల టిడిపి నాయకులు, ఎన్‌టిఆర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రజలను చైతన్యవంతం మహానీయుడు ఎన్టీఆర్

## సత్తుపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

*సత్తుపల్లి,జనవరి 18, ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధతి వేడుకలు సత్తుపల్లిలో గురువారం పార్టీలకు అతీయుతంగా ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్, కాంగ్రెస్ ప్రముఖులు చల్లగుళ్ల నర్సింహారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, తెలుగుదేశం ప్రముఖులు పోట్రు రామారావు, బొంతు భాస్కర్‌రావు, ముబ్బడి శ్యామ్ సుధాకర్, తెలుగుమహిళా నాయకురాలు పోట్రు సరస్వతి, బొంతు విజయలక్ష్మి తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ మాట్లాడుతూ స్వర్గీయ ఎ న్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకొని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని నాడు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మహేనీయుడని ఆమె అన్నారు. సమాజంలోని అట్టడుగునున్న బడుగు, బలహీన వర్గాల పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసి నాడు ఎన్టీఆర్ ప్రజల్లో చెరగని ముద్రవేసుకున్నారని అన్నారు.



రాజకీయం అంటే ఏమిటో తెలియని ప్రజలకు రాజకీయాలు కూడా నేర్పి ఎంతో మంది రాజకీయ నాయకులను తయారు చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన చేసిన సేవలను డా. రాఘమయి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయ్, కౌన్సిలర్‌లు దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, మందపాటి పద్మజ్యోతి, కాంగ్రెస్ నాయకులు గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి, బత్తుల భరత్, దొడ్డా శ్రీనివాస్, వేముల ప్రసాద్, పలువురు తెలుగు దేశం, కాంగ్రెస్‌పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో :**

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ. రామారావు 28వ వర్ధంతి వేడుకలు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా వున్న ఎన్టీఆర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేస్, డిసిసిబి చైర్మన్ చల్లగుళ్ల కృష్ణయ్య ఆత్మ చైర్మన్ వనమా వాసు,బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్‌లు షేక్. చాంద్‌పాషా, మల్లూరు పద్మావతి అంకం రాజు, అద్దంకి అనీల్ తదితరుల ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళ్లు అర్పించారు. అనంతరం



ఎన్టీఆర్ రామారావు ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు చేసిన సేవలు ఎంతో విలువైనవని ఈ సంద్భంగా చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## మహానుభావుడు, యుగ పురుషుడు ఎన్టీఆర్



*పెనుబల్లి, జనవరి 18, ప్రభాతవార్త*

తెలుగు వారి కీర్తిని దశదిశలా వ్యాప్తి చేసిన మహానుభావుడు, యుగ పురుషుడు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు అని నాయకులు సోమరాజు సీతారామారావు అన్నారు. ఎన్టీఆర్ 28 వర్ధంతిని పురస్కరించుకుని మండల తెలుగుదేశం, కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో గురువారం వియం. బంజర్ రింగ్ సెంటర్ నందు వేడుకలు నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీకటి రామారావు, తుమ్మలపల్లి రాజేశ్వరరావు, కోమటి జ్యోతి, యలమర్తి నాగాంజనేయులు, పంది వెంకటేశ్వరరావు, మేకతొట్టి కాంతయ్య, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సయ్యద్ బాబు, మిట్టపల్లి కిరణ్‌కుమార్, షేక్ భాష, వంగా నిరంజన్ గౌడ్, గోగినేని రమేష్, చిలుకుబత్తుల చెన్నారావు, వంగా వెంకటేశ్వరరావు, చలమాల రాజ్‌కుమార్, మాధవాచారి, వేముల కిరణ్, అనుమోలు సాంబశివరావు, భూక్య రాజబాబు, ముత్తుం సత్యం, హమాలి వర్కర్ మిద్దే స్వామి, టిడిపి అభిమానులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*సత్తుపల్లి, జనవరి 18,ప్రభాతవార్త:*

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సిపిఐ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను ఎస్‌ఎఫ్ఐ డబ్ల్యూ వేంసూరు మండల సమితి ఆధ్వర్యంలో మహిళా నాయకురాలు షేక్ రంజాన్‌బి అధ్యక్షతన గురువారం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐడబ్ల్యూ సిపిఐ జిల్లా కార్యవర్య వర్గ సభ్యులు దండు ఆదినారాయణ పాల్గొని పోటీలలో గెలుపొందిన మహిళలకు నగదు బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి షేక్. ఆయేషా రూ. 1116, ద్వితీయ బహుమతి అమ్ములు రూ. 716, తృతీయ బహుమతి లోకా సామ్రాజ్యంలకు రూ.516 నగదు బహుమతితో పాటు నాల్గవ బహుమతి రూ. 516 కుమారిలు గెలుపొందగా అట్టినగదు బహుమతిని దండు ఆదినారాయణ అందజేశారు. వీరితో పాటు పోటీల్లోపాల్గొన్నటువంటి 50 మందికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. మహిళల రక్షణకోసం, చట్టాల కోసం,మహిళా సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ డబ్ల్యూ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ఈ



కార్యక్రమంలో యువజన సమాఖ్య నాయకుడు షేక్ హమీద్, పిల్లి బుచ్చాలు, లోకా వెంకటేశ్వరరావు, వివ, పుల్లయ్య,మహిలళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అనాథరైజ్డ్‌గా పత్తి వ్యాపారాలు చేయవద్దు

### - వైరా మార్కెట్ కార్యదర్శి రెంటాల ప్రసాద్

*తల్లాడ, జనవరి 18, ప్రభాతవార్త*



అనాథరైజ్డ్‌గా పత్తి వ్యాపారాలు చేయవద్దని వైరా మార్కెట్ కార్యదర్శి రెంటాల ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తల్లాడలో కొంత మంది పత్తి వ్యాపారస్తులు ఆథరైజ్డ్‌గా అనుమతి తీసుకుని వ్యాపారాలు చేసుకుంటున్నారని, మరి కొంత మంది అనాథరైజ్డ్‌గా అక్రమ వ్యాపారాలు చేస్తున్నారని వారికి మార్కెట్ శాఖ నుండి నోటీసులు పంపించామని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే వారికి మార్కెట్ శాఖ నుండి ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మార్కెట్ 1966 చట్టం ప్రకారం 7ఏ యాక్ట్‌ను ఉల్లంఘించిన వారిపై రూ. 5 వేలు జరిమానా, జైలు శిక్ష కూడా ఉంటుందని హెచ్చరించారు.

# సీసీఐ కేంద్రాన్ని నిరంతరం కొనసాగించాలి

*తల్లాడ, జనవరి 18, ప్రభాతవార్త*

తల్లాడలో ఉన్న సీసీఐ కేంద్రాన్ని నిరంతరం కొనసాగించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అన్నారు. స్థానిక దొడ్డా కృష్ణయ్య భవనంలో కళ్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన రైతు సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీసీఐ కేంద్రాల్లో పంటను సీజన్ మొత్తం కొనుగోలు చేయాలన్నారు. ఈ సంవత్సరం చీడపీడలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, వచ్చిన పంటను అమ్ముకోవడానికి మార్కెట్లో గిట్టుబాటు ధర లేదని, కనీసం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు



ధరకు అమ్ముకుందామని సిసిఐ కేంద్రాలను ఆశ్రయిస్తే ఆన్‌లైన్, తేమ, పలు రకాల నిబంధనలతో కొనుగోలు చేయట్లేదని, పంట కాలం మొత్తం కొనుగోలు చేయకుండా అప్పుడప్పుడు చుట్టపు చూపుగా కొనుగోలు చేస్తున్నారని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి, తల్లాడలో ఉన్న సిసిఐ కేంద్రాన్ని నిరంతరం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, రాజబోయిన సైదులు, మన్నేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ఎయిడ్స్‌పై కళా ప్రదర్శన

*తల్లాడ, జనవరి 18, ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని ఆధ్వర్యంలో, జిల్లా ఎయిడ్స్, నియంత్రణ నివారణ సంస్థ పర్యవేక్షణలో గురువారం తల్లాడ బస్టాండ్ సమీపంలో, పాత జట్పీ సెంటర్ నందు కాంపాటి శ్రీను పల్లె సుద్దుల కళా బృందం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్‌పై కళా ప్రదర్శన నిర్వహించారు. హెచ్ఐవి ఎలా సోకుతుంది, కండోం యొక్క ప్రాముఖ్యత, రక్తదానం యొక్క విశిష్టత గురించి వివరించారు. అలాగే గర్భవతి సంక్షేమం, తల్లి నుండి బిడ్డకు సోకకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో పిపిటిసిటి కేంద్రాలలో తన జీవిత భాగస్వామితో హెచ్ఐవి పరీక్షలు చేయించుకుని పుట్టబోయే బిడ్డను కాపాడుకోవాలని, హెచ్ఐవి వచ్చిన వారి పట్ల వివక్ష చూపకుండా ఆదరించాలని, హెచ్ఐవి వచ్చిన వారు ఐసటిసి కేంద్రానికి వెళ్ళి పరీక్షలు చేయించుకుని ఎఆర్‌టి మందులు ఉచితంగా



పొంది జీవితకాలాన్ని పెంచుకోవాలని తదితర అంశాలపై పల్లె సుద్దుల కళా రూపాల ద్వారా కళా ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్, ఎల్.డబ్ల్యూ. పి. సుధారాణి, కళాకారులు కాంపాటి శ్రీను, నరాటి చంద్రమోహన్, ప్రేమ కుమారి, శివ జోజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అందరికి అంబేద్కర్ ఆదర్శనీయుడు

**-పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ**

**-మాజీ ఎమ్మెల్యే కందాళకు ఘనంగా స్వాగతం**

*నేలకొండపల్లి, జనవరి 18 (ప్రభాతవార్త):*

సమాజంలోని ప్రజలు అందరికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదర్శనీయుడని పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. ప్రతి ఒక్కరు డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన చెప్పారు. గురువారం ముజ్జుగూడెం గ్రామం నందు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డిని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా





జరిగిన సభలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి తీసుకు వెళ్ళాలని ఆయన చెప్పారు. తాను ఓడిపోయినా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళ్ళలా అండగా ఉంటానని, కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని ఆయన చెప్పారు. ఎవ్వరు అధైర్యపడవద్దని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ తన హయాంలో ముజ్జుగూడెం గ్రామంను ఎంతో అభివృద్ధి చేసానని ఆయన చెప్పారు. కొందరు పని కట్టుకుని తన పై చేసే తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర నాయకుడు యాతాకుల భాస్కర్, పైనంపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి మెంబర్ ఎస్‌కే. ఖాజామొయినుద్దీన్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## యర్ర నారాయణను పరామర్శించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా॥ లోకేష్ యాదవ్



*ముదిగొండ,జనవరి 18, (ప్రభాతవార్త) :*

బాణాపురం గ్రామంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు యర్ర నారాయణ సతీమణి యర్ర సూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా॥ లోకేష్ యాదవ్ గురువారం భాణాపురం గ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుటుంబ సభ్యులు యర్ర రామారావు, యర్ర ఉపేందర్, మహేష్, హర్షిత్, కాంగ్రెస్ నాయకులు కనపర్తి పూర్ణచంద్రరావు, సునీల్ యాదవ్, బండ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటనను విజయవంతం చేయండి...

*కామేపల్లి, జనవరి 18 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పర్యటిస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి గురువారం తెలిపారు. ఉదయం 9గంటలకు ముచ్చర్ల, 10గంటలకు గోవింద్రాల బంజరలో పర్యటిస్తారన్నారు. అనంతరం కామేపల్లి రైతు వేదికలో కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, లబ్దిదారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎస్‌టీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంఈవో



*కామేపల్లి,జనవరి 18, (ప్రభాతవార్త) :*

ఎస్‌టీఎఫ్ 2024క్యాలెండర్‌ను ఎంఈవో కె వెంకటేశ్వర్లు గురువారం ఆవిష్కరించారు. కామేపల్లి మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈవో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఎఫ్ జిల్లా సెక్రటరీ మంద రాములు, అడిషనల్ సెక్రటరీ ఎస్ రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

*పెనుబల్లి, జనవరి 18, (ప్రభాతవార్త)*



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం కల్లూరు చెక్‌పోస్టు వద్ద ఎంవిఐ విజయలక్ష్మి ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి, రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంవిఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సురక్షితంగా మీ మీ గమ్యాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ జి. సీతారాములు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు పండిట్ పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలి...

*కామేపల్లి, జనవరి 18, (ప్రభాతవార్త) :*



తెలుగు పండిట్, పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని టీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భూక్యా రాంబాబు నాయక్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ 2017లో హైదరాబాద్‌లో జరిగిన తెలుగు మహాసభల్లో తెలుగు పండిట్, పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చి ఉపాధ్యాయులను మోసం చేశారన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఎంఈవో పోస్టుల భర్తీ చేయాలని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, డైట్ లెక్చరర్ పోస్టులు పదోన్నతితో భర్తీ చేయాలని ఐఆర్ 15శాతం పెంచాలని, పీఆర్సీ 30 శాతం ఇవ్వాలని కోరారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడు ఎన్టీఆర్



*కామేపల్లి, జనవరి 18, (ప్రభాతవార్త) :*

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుని తెదెపా జిల్లా నాయకులు తోటకూరి శివయ్య గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాస్తిపల్లి, సాతానిగూడెం, కామేపల్లి, ఊట్కూరు, తాళ్ళగూడెం, కొత్తలింగాల గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతిని తెదేపా శ్రేణులు నిర్వహించారు. ఈ సమావేశంలో శివయ్య మాట్లాడారు. అనంతరం కొత్తలింగాలలో మహాఅన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పుచ్చకాయల సత్యనారాయణ, అజ్మీర్, హరి, కిలారు కృష్ణయ్య, కేలోతు భాస్కర్ నాయక్, తోటకూరి ఉపేందర్, తుమ్మలపల్లి పెద్ద వీరయ్య, తెల్లబోయిన సురేష్, చైతన్య, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

*నేలకొండపల్లి, జనవరి 18 (ప్రభాతవార్త):*

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టి రామారావు 28వ వర్ధంతి వేడుకలు



గురువారం నేలకొండపల్లి నందు మండల టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా స్థానిక పిఎస్ఆర్ సెంటర్ నందు ఎన్.టి రామారావు చిత్రపటంకు మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆతర్వాత టిడిపి జండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం పులిహార పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక



వానువంతరావు, నేలకొండపల్లి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నలమాసు మల్లయ్య, మండల టిడిపి నాయకులు సూరపనేని రామకృష్ణ, గోగినేని వెంకట సీతారామారావు, అక్కినేని నాగేశ్వరరావు, పావులూరి వెంకటేశ్వరరావు, తాటికొండ నాగేశ్వరరావు, కడియాల నరేష్, వంగవీటి సావిత్రి తదితరులు పాల్గొన్నారు. అలాగే, టిడిపి వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్‌టి రామారావు 28వ వర్ధంతి వేడుకలు బోదులబండ గ్రామం నందు ఆగ్రామ టిడిపి కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వంకాయల పద్మ, గుండు వెంకటేశ్వర్లు, వీరబాబు, వెంకటరత్నం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# భూ అక్రమణదారులపై కలెక్టర్ కన్నెర్ర

## రూ. 12కోట్లు విలువైన ప్రభుత్వ స్థలం స్వాధీనం

### లకారం ట్యాంక్ బండ్ వద్ద 4ఎకరాల ప్రభుత్వ స్థలంకు రక్షణ చర్యలు

**ఖమ్మం,జనవరి 18, ప్రభాతవార్త ః**

భూ అక్రమణదారులపై కలెక్టర్ కన్నెర చేశారు. ప్రభుత్వ స్దలాల పరిరక్షణ కోసం జిల్లా కలెక్టర్ స్వయంగా రంగంలోకి దిగటంతో భూ భూకబ్జా కోరుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. ప్రభుత్వ స్దలాలను పరిరక్షించాలన్న ప్రభుత్వ సంకల్పంతో జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వరుస దాడులకు శ్రీకారం చుట్టారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశేషమైన స్పందన లభిస్తుంది. రూ. 12కోట్లు విలువైన ప్రభుత్వ స్దలాన్ని కాపాడి రక్షణ చర్యలు తీసుకోవడంపై కలెక్టర్ స్పందించారు. ప్రభుత్వ స్దలాల పరిరక్షణ దిశగా జిల్లా యంత్రాంగం ద్వారా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. ప్రభుత్వ స్దలాలుగా రికార్డుల్లో ఉన్న స్దలాల అక్రమణలు



జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. నగరంలోని ఖానాపురం లకారం బండ్ వద్ద సర్వే నెంబర్ 94లో 4.08ఎకరాల స్దలాన్ని జిల్లా ఉద్యానవన శాఖకు కార్యాలయ భవనం, రైతు శిక్షణా కేంద్రం ఏర్పాటు నిమ్తిం 2009వ సంవత్సరంలో కేటాయించుట జరిగిందని, అట్టి స్దలాన్ని ఉద్యానవన శాఖ వారు ఏలాంటి నిర్మాణాలు చేపట్టకుండా ఖాళీగా ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు. ఇట్టిస్దలాన్ని ఆక్రమించుకొని బి వీరారెడ్డి, రాంరెడ్డి అనే ఇద్దరు నిర్మించిన షెడ్డులను తొలగించి ప్రభుత్వంచే స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన



తెలిపారు. సుమారు రూ. 12కోట్లు ఇట్టి విలువైన ప్రభుత్వ స్దలం రక్షణ చర్యలు రెవిన్యూ, మున్సిపల్ శాఖల ద్వారా చేపట్టుట జరిగిందన్నారు. ఇట్టి స్దలానికి పెన్సింగ్ ఏర్పాటు, ప్రభుత్వ భూమిగా సూచిస్తూ బోర్డుల ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు చేసినట్లు, ఇకముందు ఏలాంటి నిర్మాణాలు, ఆక్రమణలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టుట జరిగిందని కలెక్టర్ తెలిపారు. నిబంధనలకు విరుద్దంగా ప్రభుత్వ భూముల అక్రమణలను ఉపేక్షించేది లేదని, సమగ్ర పరిశీలన చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం,జనవరి 18, ప్రభాతవార్త ః**

పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ గురువారం తెలిపారు. కలెక్టర్ క్యాంపు ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విద్యా సంస్థలో జరిగే అభివృద్ధి పనులను ఆయన సమీక్షించారు. టాయిలెట్ బ్లాకుల మిగులు పనులు వెంటనే పూర్తి చేసి, హాల్, తరగతి గదుల నిర్మాణం చేపట్లాలన్నారు. నిర్మాణం పూర్తి కానందుకు కారణాలు అడిగి తెలుసుకున్నారు. మిగులు పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, సీపీవో శ్రీనివాస్, డీఐఈవో రవిబాబు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ నాగశేషు, డీఈ, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌డబ్ల్యూఈ పనులపై మంత్రి తుమ్మల ఆరా

### - పనుల ఆలస్యంపై అధికారులతో సమీక్ష

### - ఫారెస్టు క్లియరెన్స్‌ల కోసం సీఎం కార్యాలయ అధికారులతో మాట్లాడిన మంత్రి

**కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:**





వామపక్ష ఉగ్రవాదాన్ని అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందించే లెఫ్ట్‌వింగ్ ఎక్ట్రిమిజం నిధులతో జిల్లాలో చేపట్టిన పనులపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో రహదారులు బ్రిడ్జిల నిర్మాణం ఆలస్యంపై సంబంధిత అధికారులతో చర్చించారు. జిల్లాలో మొత్తం 76 పనులకు గాను రూ. 341 కోట్ల 26 లక్షలు మంజూరు అయ్యాయి. వాటిలో 38 రోడ్లు 277 కిలోమీటర్లు నిడివితో మొత్తం 38 బ్రిడ్జిల నిర్మాణం సాగుతుందని చెప్పారు. ఫారెస్టు క్లియరెన్సులు లేక నిలిచిపోయిన పనులపై మంత్రి తుమ్మల సీఎంవో ఉన్నతాధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి తుమ్మల చొరవతో 7 రహదారులు, 10 బ్రిడ్జిలకు ఫారెస్టు క్లియరెన్సులు రాగా ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంకా 25 పనులకు ఫారెస్టు క్లియరెన్సు రావాల్సి ఉండగా ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటీవ్ ఆఫ్ ఫారెస్టుతో సీఎంవో అధికారులతో మాట్లాడి త్వరిత గతిన అనుమతులు మంజూరు అయ్యేలా చూడాలని సూచించారు. రహదారులు ప్రగతిబాటలుగా మారాలని గ్రామాలకు విద్య, వైద్యం, మార్కెటింగ్, వ్యవసాయ రంగంలో అభివృద్ధికి రహదారులు శ్రీరామరక్ష అని చెప్పారు. వాగులు, వంకలు పనులపై బ్రిడ్జిలు నిర్మాణంతో ఏజెన్సీ వాసులను ఆధునిక సమాజం వైపు అడుగులు వేసేలా అభివృద్ధి పనులు చేయాలని సంబంధిత అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

# అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట రోజున భద్రాద్రి దేవస్థానంలో ప్రత్యేకపూజలు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఈ నెల 22వ తేదీన అయోధ్యలో జరిగే శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. దేవస్థానంలో ఉదయం 7 గంటల నుండి 7.30 నిమిషాల వరకు నిత్యకళ్యాణ మండపం వద్ద సువర్ణ పుష్పార్చన, ఉదయం 7 గంటల నుండి 10.30 గంటల వరకు ప్రచార రథంతో ఆలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు, అక్కడి నుండి వెను తిరిగి ఆలయంనకు అత్యంత వైభవంగా కాషాయ జెండాలతో శోభాయాత్ర నిర్వహించడం, శోభాయాత్ర నందు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయం నందు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు సంక్షేమ రామాయణ హవనం నిర్వహించడం, సాయంత్రం 4 గంటల నుండి 5.30 గంటల వరకు ఆలయ ప్రాంగణంలో సుందరాకాండ పారాయణము నిర్వహించడం, సాయంత్రం 5.30 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో దీపోత్సవం నిర్వహించడం జరగనుంది. దేవస్థానంలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విచ్చేయు భక్తులకు ప్రసాదంగా బెల్లం పొంగలిని ఉచిత ప్రసాదంగా వితరణ చేయడం జరుగుతుంది. కావున ఇట్టి కార్యక్రమాలల నందు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీస్వామి వారి కృపకు పాత్రులు కావాలని దేవస్థాన అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# సోనియమ్మ వస్తే స్వాగతిస్తాం

### - నిరాకరించిన పక్షంలో నేనే బరిలో ఉంటా

### - ఖమ్మం సీటు అడిగే హక్కు నాకే ఉంది

### - పదిహేను రోజులలో ఎన్నికల నోటిఫికేషన్

### - కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి

**ప్రభాతవార్త ఖమ్మం, జనవరి 18:**

ఖమ్మం పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ పోటీచేస్తే అదృష్టంగా భావిస్తామని కేంద్ర మాజీ మంత్రి గారపాటి రేణుకా చౌదరి సంచటన వాఖ్యలు చేశారు. గురువారం ఖమ్మం నగరంలోని డిసిసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖర్లసమావేశంలో మాట్లాడుతూ ఈ స్థానం నుంచి ఎంతోమందిపోటీ చేయాలని ఆశలు పెట్టుకున్నప్పటికీ సోనియాగాంధీ పోటీ చేస్తానంటే కాదనే హక్కు ఎవరికీ లేదన్నారు. తెలంగాణ పిసిసి కమిటీ ఇటీవల చేసిన తీర్మానం ప్రకారం సోనియాగాంధీని ఖమ్మంలో పోటీ చేయడానికి అధిష్టానం దృష్టిలో ఉన్నప్పటికీ ఆమె నిర్ణయాన్ని ప్రకటించాల్సి వుందన్నారు.సోనియాగాంధీ నిర్ణయాన్ని బట్టి పోటీచేయాలని పలువురు తర్జనబర్జన పడుతున్నారని అప్పటివరకు ఎవరు అభ్యర్థిఅనేది అధిష్టానం పరిశీలనలో వుంటుదన్నారు. రకరకాలుగా జరుగుతున్న ప్రచారం, పుకార్లు నమ్మవద్దని కాంగ్రెస్ శ్రేణులు అధైర్యపడవద్దన్నారు. ఒకవేళ నిరాకరించిన పక్షంలో నేనే బరిలో ఉంటానని స్పష్టం చేశారు. ఖమ్మం సీటు అడిగే హక్కు తనకు ఉందని ఈ జిల్లా ఆడబిడ్డ గా పాలేరు నుంచి పర్ణశాల వరకు అన్నీ రంగాల్లో చేసిన అభివృద్ధిని ఆమె గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ఖమ్మం స్థానం అసెంబ్లీ ఎన్నికల్లో



ఇచ్చిన తీర్పు మాదిరిగానే అంతా కలిసికట్టుగా పనిచేసి విజయావకాశాలు సాధిస్తామన్నారు. ఈ నెల 22వ తేదీ తరువాత 15 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం వుందని తెలిపారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 20ఏళ్ల అధికారంలో వుండాలని మహిళలు కోరుకుంటున్నారని నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు తూచ తప్పకుండా అమలు పరుస్తామన్నారు. కొత్తగుడెంలో ఎయిర్‌పోర్ట్ కోసం రీసెర్చ్ జరిపించానని ఖమ్మంలో తరుణిహాట్‌ను మళ్లీ తిరిగి పునరుద్దరించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. రైతుల సమస్యలపై మంత్రులతో మాట్లాడి ఎక్కువ పంటలు పండించే విధంగా వారికి అవగాహన శిక్షణలు కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించారు. నియంతృత్వానికి అక్రమాలకు నిర్భందాలకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకోవడం నా బాధ్యత అని గుర్తుచేశారు. నిస్వార్థంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయడం వల్ల తొమ్మిది సీట్లు సాధించామని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట పెరిగిందన్నారు. మాజీ మంత్రి అజయ్‌కుమార్ ఎన్ని కేసులు పెట్టినా తట్టుకొని నిలబడిన ముస్తాఫాను ప్రత్యేకండా అభినందించారు.